

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 188 | ఎడిటర్ : బరిగెల శివ | బుధవారం 04, జూన్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్







# రిజర్వేషన్ల అమలులో రాజ్యాధికారం రాజ్యమేలుతుంది




**డాక్టర్ బరిగెల శివ**

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

రాజకీయ పదవుల్లో బహుజనులు రిజర్వేషన్లు కొల్లగొట్టేస్తున్నారు

అధికారిక కార్యాలయాల్లో అమలుకు నోచుకోని రిజర్వేషన్లు

ఉద్యోగ నియామకాలు కులాల జనాభా లెక్కల ఆధారంగా కొనసాగుతున్నాయా

అధికారం ఉన్నోడిదే రిజర్వేషన్ల హక్కా...

అగ్రవర్ణాల జనాభా శాతం ఎంత.... అనుభవిస్తున్న రిజర్వేషన్లు ఎంత

దళితుల కోసం ఏర్పడ్డ రిజర్వేషన్లు దళితులకే దక్కడం లేదు

ఈడబ్ల్యూఎస్ కోటాలో రిజర్వేషన్ పొందుతున్న కులాలు ఎవరు

ఎవ్వని కులాన్ని వాడు పెంచి పోషిస్తుంటే ఇంకా రిజర్వేషన్లు ఎక్కడ కొనసాగుతున్నాయి

భారత రాజ్యాంగం రిజర్వేషన్ల ఫలాలను బహుజనులకు అందిస్తే వాటిని అనుభవిస్తున్నది అగ్రవర్ణాలు కాదా!

కులాల మధ్య చిచ్చుపెట్టి ప్రజల మధ్య పగలు పెంచి అగ్రవర్ణాలు ఆటాడుకుంటున్నారు

డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

చదువు సాత్రం రాణి సన్నాసులు కులం తక్కువోల్లని నిందిస్తుండడం బహు బాధిస్తుందని డాక్టర్ బరిగెల శివ ఆవేదన వ్యక్తం చేశారు.ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు కలిగి ఉన్న రిజర్వేషన్లను బలవంతంగా అనుభవిస్తున్నది ఎవరు అంటూ నిలదీశారు.దళిత బహుజనులు అనుభవించాల్సిన రిజర్వేషన్లను అగ్రవర్ణాలు అనుభవిస్తూ కులాల మధ్య కొంపటీలు పెడుతూ మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ ప్రజల మధ్య పగలు పెంచి ప్రజాస్వామ్య హక్కులను రాజ్యాంగ విలువలను భారత రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను పూర్తిగా నిర్మూలించబడే విధంగా పరిపాలనను కొనసాగిస్తున్నారని తీవ్రంగా హెచ్చరించారు.మూడు శాతం జనాభా కలిగిన బ్రాహ్మణులు 90 శాతం రిజర్వేషన్లు అనుభవిస్తుంటే ఒక్క సన్నాసి మాట్లాడడం లేదన్నారు.అగ్రవర్ణాలు అంతా ఏకమై రాజ్యాంగాన్ని తూట్లుపోడుస్తూ అధికారిక పదవులతో పాటు రాజకీయ పదవులలో రిజర్వేషన్ల హక్కులకు విరుద్ధంగా, రాజ్యాంగానికి విరుద్ధంగా, అభివృద్ధి ఫలాలను అనుభవిస్తూ బహుజనులను శాసిస్తుంటే...దళిత బహుజనులను హీనంగా చూసే చెత్తగాళ్లు దళితులు రిజర్వేషన్లను అనుభవిస్తున్నారంటూ చిల్లరగా మాట్లాడుతున్నారన్నారు.భారతదేశంలో ఏ ప్రభుత్వ కార్యాలయంలో చూసిన దళితులు అనుభవిస్తున్న రిజర్వేషన్లు బహుజనులు అనుభవిస్తున్న రిజర్వేషన్లు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు

- మిగతా 2లో..



## రేపు తెలంగాణ కేబినేట్ భేటీ

పలు కీలక అంశలపై చర్చించే అవకాశం



హైదరాబాద్,జూన్ 3(జై భీమ్ న్యూస్):

తెలంగాణ ప్రభుత్వం కీలక అభివృద్ధి, పరిపాలనా అంశాలపై చర్చించేందుకు జూన్ 5న కేబినెట్ సమావేశం నిర్వహించనుంది. మధ్యాహ్నం 3 గంటలకు రాష్ట్ర సచివాలయంలో ఈ సమావేశం జరగనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం కీలక నిర్ణయాలకు వేదిక కానుంది. ఈ సమావేశంలో పలు ముఖ్య అంశాలపై చర్చ జరగనుంది. ముఖ్యంగా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ ఇచ్చిన నివేదికపై ఈ సమావేశంలో విశ్లేషణ జరగనుంది. పాత పింఛన్ విధానం, ప్రమోషన్లు, బదిలీలు, ఖాళీల భర్తీ తదితర అంశాలపై తీసుకునే నిర్ణయాల కోసం ఇది కీలకంగా మారింది. వివాదాస్పదంగా మారిన కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇటీవల నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ, విజిలెన్స్ విభాగాలు సమర్పించిన నివేదికలపై కేబినెట్‌లో చర్చించనున్నారు. లోపాల పరిశీలన, బాధ్యుల నిర్ధారణ, తదుపరి చర్యలపై మంత్రివర్గం నిర్ణయాలు తీసుకునే అవకాశముంది. యువత కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'రాజీవ్ యువ వికాసం' పథకం అమలు అంశంపై కూడ కేబినెట్ చర్చించనుంది. ఇందులో భాగంగా యువతకు శిక్షణ, ఉపాధి అవకాశాలు, స్కిల్లింగ్ కేంద్రాల ఏర్పాటు- వంటి అంశాలు చర్చకు రానున్నాయి. ఈ సమావేశం ద్వారా రాష్ట్ర పరిపాలనలో కీలక మలుపులు వచ్చే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా, ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన అంశాల్లో సానుకూల నిర్ణయాలు తీసుకునే సూచనలు కనిపిస్తున్నాయి.



5

## 24 గంటలు అందుబాటులో మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్

వాతావరణ శాఖ సూచనలకు అనుగుణంగా ముందస్తు చర్యలు

వర్షాకాల సన్నద్ధతపై సిఎం రేవంత్ సమీక్ష

## యువజంట హనీమూన్ విషాదం

వధువు ఆచూకీ మిస్టరీ..

వరుడి మృతదేహం లభ్యం

ఘటనపై సిబిఐ విచారణకు డిమాండ్



6

## రాష్ట్రంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం

కూటమి ప్రభుత్వాన్ని త్వరగా సాగనంపాలి

నడిరోడ్డులో యువకులపై థర్డ్ డిగ్రీ ప్రయోగం

చంద్రబాబు రాకతో సంక్షేమం ఆగిపోయింది

రెడ్‌బుక్ రాజ్యాంగంతో రాష్ట్రం అదుపు తప్పింది

రాష్ట్రవ్యాప్తంగా వెన్నుపోటు దినోత్సవంలో నిరసించండి

తెనాలి పర్యటనలో వైసిపి అధినేత జగన్ విమర్శలు

6






## ఈ సాల కప్ మనదే!

18 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఆర్సీబీ తొలి ఐపీఎల్ టైటిల్ కైవసం

అహ్మదాబాద్‌లో జరిగిన ఫైనల్‌లో పంజాబ్ సూపర్ కింగ్స్‌పై ఉత్కంఠ విజయం

బెంగళూరు నగరం మొత్తం హోరెత్తిన విజయోత్సవాలు, రోడ్లపైకి అభిమానులు

కోహ్లీ 18 ఏళ్ల అంకితభావమే ఈ విజయానికి కారణమన్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య

ఆర్సీబీ జట్టుకు శుభాకాంక్షలు తెలిపిన ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్

సంబరాల నేపథ్యంలో బెంగళూరులో కట్టుదిట్టమైన పోలీసు భద్రత

వివరాలు 2లో

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# రిజర్వేషన్ల "అమల్లో" రాజ్యాధికారం "రాజ్యమేలుతుంది"

మొదటి పేజీ తరువాయి

అనుభవిస్తున్న రిజర్వేషన్లు రాజ్యాంగబద్ధంగా రాజ్యాంగానికి అనుగుణంగా ఎంత శాతం కొనసాగుతున్నాయో లెక్కలు బయటకు తీయండి అంటూ సవాలు విసిరారు.పోరాటాల కాడ మేము ప్రాణ త్యాగాల కాడ మేము కొట్లాటల కాడ మేము ఉద్యమాల కాడ మేము రాజ్యాంగానికి రక్షణ కల్పించే కాడ మేము పార్టీలను కాపాడడానికి మేము పార్టీల జెండాలను మోసే కాడ మేము పార్టీలను గెలిపించే కాడ మేము కేవలం ఫలాలను అనుభవించే కాడ మాత్రం అగ్రవర్ణాలు ముందు వరుసలో కొనసాగుతున్నారన్నారు.అసలు క్రైతే రిజర్వేషన్ అనే పదానికి అర్థమే తెలియని మూరు?లు అడ్డగోలు అబద్దాలకు తెరలేపుతూ ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారన్నారు.భారత రాజ్యాంగానికి విరుద్ధంగా సుప్రీంకోర్టు నియమాలకు విరుద్ధంగా దేశవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అన్ని రాష్ట్రాల ఉద్యోగ నియామకాల్లో ఏకచిత్రాధిపత్యాన్ని కొనసాగిస్తూ అమలుపరచబడుతున్న ఈడబ్ల్యూఎస్ కోటాను ఎవరికోసం తీసుకొచ్చారో ఏమాత్రం గమనించకుండా దళితుల, బహుజనుల రిజర్వేషన్ల మీద మాట్లాడుతున్న చెత్త నాయాల్లు ఈడబ్ల్యూఎస్ కోటో మిద ఎందుకు స్పందించడం లేదన్నారు.దమ్ముంటే భారత రాజ్యాంగం అమలు పరుస్తున్న రిజర్వేషన్లను ప్రభుత్వాలు ఏ రీతిగా వాడుకుంటున్నాయో బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు.ప్రస్తుతం భారతదేశంలో కొనసాగుతున్న బీసీ రిజర్వేషన్ల హక్కులు, ఎస్సీ వర్గీకరణ అమలు పరుచబడాల్సిన రిజర్వేషన్ల ఫలాలు అనుభవించడం కోసం ఆయా వర్గాలు తాపత్రయపడుతూ పోరాటాలు చేస్తూ ఆరాటపడుతున్నప్పటికిని 77 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో రాజకీయాలను పాలిస్తున్నది,శాసిస్తున్నది, అనుభవిస్తున్నది ఆస్తులు సంపాదిస్తున్నది బహుజన వర్గాలను అణిచివేస్తున్నది మాత్రం ముమ్మాటికి పది శాతం లేని అగ్రవర్ణాలేనన్నారు.చదువు సాత్రం రాని దొంగ వెధవలు ఉద్యోగాలను దొంగతనంగా కొనుక్కుంటూ పరిజ్ఞానంలో ఆరితేరిన వాళ్ళమంటూ జబ్బలు చరుసుకుంటున్నారన్నారు. బహుజన వర్గాలకు చెందిన అధికారులను ముందు పెట్టి భయంకరమైన మోసాలను కొనసాగిస్తున్న ప్రభుత్వాలు రిజర్వేషన్లు అమలు పరచడంలో సమన్యాయం పాటిస్తున్నామని దొంగ మాటలు మాట్లాడుతుండడం పచ్చి మోసం అన్నారు.కులం తక్కు వోల్లని మంచినీళ్లు ఇవ్వడం లేని నేటి రోజుల్లో రిజర్వేషన్ల హక్కులను ఎలా కల్పిస్తారంటూ సూటిగా ప్రశ్నించారు.ప్రజల మనోభావాలను బహుజన వర్గాల ఆశయాలను పూర్తిగా నిర్వీర్యం చేస్తుంది మాత్రం అగ్రవర్ణాల అధికార రాజ్యాధిపత్యమేనన్నారు.భారతదేశవ్యాప్తంగా ఏ ఉద్యోగ నియామక ప్రక్రియలో చూసుకున్న జనరల్ కేటగిరితో పాటు ఈడబ్ల్యూఎస్ కోట ప్రతి 100 పోస్టర్ పాయింటులలో కేవలం ఒక ఈడబుల్ ఎస్ కోటాకే 10 శాతం ఉద్యోగాలను కేటాయించాక బహుజన వర్గాల పరిస్థితి ఏంది అంటూ సూటిగా ప్రశ్నించారు.దానికి తోడు జనరల్ కేటగిరీలో అత్యధిక మార్కులు సాధించామంటూ దొడ్డిదారిన ర్యాంకులు పొందిన చదువురాని బ్యాచ్చీలన్నీ ఉద్యోగాలను లాగేసుకుంటున్నారన్నారు.పతారా లేనోళ్లు పలుకుబడి లేనోళ్లు బహుజన వర్గాలు మాత్రం రోడ్ల మీద ఉద్యమాలకు బానిసలు అవుతున్నారు తప్ప జీవితాలను నిర్మించుకోవడంలో పూర్తిగా విఫలమవుతున్నారు.హక్కుల సాధన కోసం కొనసాగించబడుతున్న పోరాటాలు మధ్యస్థంగానే చెదిరిపోతున్నాయన్నారు.ప్రాణ త్యాగాల పోరాటాల విలువలను పూర్తిగా మరుస్తున్న ప్రభుత్వాలకు దళిత బహుజన వర్గాలకు రావాల్సిన రిజర్వేషన్ల వాటాలను ఇవ్వడంలో నిజాయితీ ఎలా కనపరుస్తారంటూ సూటిగా నిలదీశారు.రాజకీయ కీలక పదవుల్లో రిజర్వేషన్లను ఏమాత్రం పాటించడం లేదన్నారు.సామాజిక న్యాయాన్ని పూర్తిగా దెబ్బతీస్తున్నారన్నారు.కులాల వారీగా అగ్రవర్ణాల జనాభా శాతం ఎంతో వాళ్ళు అనుభవిస్తున్న రిజర్వేషన్ల శాతం ఎంతో ఆధారాలతో సహా, గణాంకాలతో సహా ప్రతి రాష్ట్రంలోని ప్రభుత్వాలు శ్వేత పత్రాలు విడుదల చేయాలన్నారు.నిజాయితీ ఉంటే రాజ్యాంగబద్ధంగా కల్పించాల్సిన రిజర్వేషన్లను అమలుపరచండి చూద్దాం అంటూ చురకలు వేశారు.దేశవ్యాప్తంగా బీసీ కులగనన అమలుపరిచి రిజర్వేషన్ల హక్కులను చట్టబద్ధంగా రూపొందించి బహుజనులకు అనుభవించే విధంగా తక్షణమే హక్కులు కల్పించాలన్నారు.ఎస్సీ వర్గీకరణ దేశవ్యాప్తంగా పూర్తయినప్పటికిని అమలులో మాత్రం ఎంతో వెనుకబడి ఉందన్నారు.ఎస్టి రిజర్వేషన్లు పత్తా లేకపోగా ఎక్కడ మమ్మల్ని బతకనిచ్చేదంటూ నిమ్న జాతీయులు నిరుత్సాహంలో జీవిస్తున్నరన్నారు.యవ్వని అయ్య జాగీరని మూడు శాతం లేని బ్రాహ్మణులు 90 శాతం రిజర్వేషన్లను ఏం చక్క ఏ చట్టం ప్రకారం అనుభవిస్తున్నారో లెక్కలు తేల్చారన్నారు.ఏ అధికార పదవుల్లో సమన్యాయం జరుగుతుందో ప్రభుత్వాలు తేల్చాలన్నారు. ఏ ఉద్యోగం నియామకాల్లో రిజర్వేషన్ల అమలు పక్కగా కొనసాగించబడుతున్నాయో అట్టి గణాంకాలను ప్రభుత్వాలు వెల్లడించాలన్నారు.తక్కువ కులాలను చూసి చిదరించుకుంటూ కుళ్లుకుంటున్న చిల్లర గాళ్ళు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ల మీద ఎందుకింత గొడవలు, గోలలు చేస్తున్నారు అంటూ మందలిస్తూ బహుజనులు అంటే ఎందుకు పడడంలేదన్నారు.నిజాయితీగా దళితులకు బహుజనులకు రిజర్వేషన్లు పక్కగా అమలు జరిగినట్లయితే ఆయా వర్గాలు ఎందుకు అభివృద్ధి చెందడం లేదంటూ ఇంకా ఎందుకు అనిచివేయ బడుతున్నాయంటూ ప్రభుత్వాలను సూటిగా అడిగుతు విమర్శకులకు సూటిగా సమాధానం చెప్పారు.చివరకు భిక్షాటన కాడ కూడా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు కావాలని పోరాటాలు చేసే రోజులు రాబోతున్నాయంటూ అసహనం వ్యక్తం చేశారు.పేరుకే దళితులు బహుజనులు రిజర్వేషన్లు అనుభవిస్తున్నారంటూ ప్రచారాలు కొనసాగిస్తూ రిజర్వేషన్ల ఫలాలని అనుభవిస్తున్నది ఎవరో? అభివృద్ధి చెందుతుంది ఎవరో? ఇకనైనా పక్కాగా గమనించి లెక్కలు తేల్చుకొండంటూ విమర్శకుల ఆలోచనలకు విమర్శకుల విమర్శలకు దళితులను చిన్న చూపు చూస్తున్న మోసగాళ్లకు గట్టిగా సమాధానం చెప్పారు.దళిత బహుజన వర్గాల రిజర్వేషన్లు అనుభవిస్తున్న వాళ్ళు ఎంతటి వాళ్లైనా కులాలు మార్చుకొని దళితులుగా సర్టిఫికెట్లు పొందుకొని దళిత జాతీయులమంటూ జీవించాలని హితువు పలికారు.

# ఈ సాల కప్ మనదే!





**18 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఆర్సీబీ తొలి ఐపీఎల్ టైటిల్ కైవసం**

**అహ్మదాబాద్‌లో జరిగిన ఫైనల్‌లో పంజాబ్ సూపర్ కింగ్స్‌పై ఉత్కంఠ విజయం**

**బెంగళూరు నగరం మొత్తం హోరెత్తిన విజయోత్సవాలు, రోడ్లపైకి అభిమానులు**

**కోహ్లీ 18 ఏళ్ల అంకితభావమే ఈ విజయానికి కారణమన్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య**

**ఆర్సీబీ జట్టుకు శుభాకాంక్షలు తెలిపిన ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్**

**సంబరాల నేపథ్యంలో బెంగళూరులో కట్టుదిట్టమైన పోలీసు భద్రత**

**బెంగళూరు, జైభీమ్ న్యూస్**

ఈ సాల కప్ నమదే (ఈ ఏడాది కప్ మనదే) అంటూ... 18 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) జట్టు తొలిసారి ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ట్రోఫీని కైవసం చేసుకుంది. అహ్మదాబాద్‌లో ఉత్కంఠభరితంగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో పంజాబ్ సూపర్ కింగ్స్‌పై అద్భుత విజయం సాధించి, బెంగళూరు నగరానికి చిరస్మరణీయమైన రాత్రిని అందించింది. ఈ చారిత్రక విజయంతో నగరం మొత్తం సంబరాల్లో మునిగిపోయింది. మ్యాచ్ ముగిసిన వెంటనే బెంగళూరు వీధులు జనసంద్రంగా మారాయి. అభిమానులు జెండాలు ఊపుతూ, బాణాసంచా కాలుస్తూ, నినాదాలతో హోరెత్తించారు. ఇందిరానగర్ నుండి కోరమంగళ వరకు, ఎంజీ రోడ్ నుండి బ్రిగేడ్ రోడ్ వరకు నగరం మొత్తం ఎరుపు, బంగారు వర్ణాలతో నిండిపోయింది. అభిమానుల పాటలు, నృత్యాలు, కేరింతలతో రాత్రంతా సందడి వాతావరణం నెలకొంది. చర్చ్ స్ట్రీట్‌లోని పబ్‌లు, కేఫ్‌ల వద్ద వందలాది మంది అభిమానులు గుమిగూడి మ్యాచ్ చివరి క్షణాలను వీక్షించారు. ఆర్సీబీ గెలుపు ఖరారైన వెంటనే, అపరిచితులు సైతం ఆనందంతో ఒకరినొకరు ఆలింగనం చేసుకున్నారు. యువకులు బాణాసంచా కాల్చగా, "ఈ సాలా కప్ నమదే!" నినాదాలు మిన్నంటాయి. సోషల్ మీడియాలో షేర్ అయిన వీడియోలు అక్కడి ఉద్విగ్న వాతావరణాన్ని కళ్లకు కట్టాయి. "ఇది దీపావళి కాదు, బెంగళూరులో ఆర్సీబీ దివస్!" అని ఒక యూజర్ పోస్ట్ చేయగా, "బ్రిగేడ్ రోడ్ ఇంత సజీవంగా ఎప్పుడూ కనిపించలేదు - 18 ఏళ్ల ఆశ, నమ్మకం, అభిరుచి చివరికి ఫలించాయి!" అని మరో యూజర్ రాశారు. ముఖ్యంగా కోరమంగళ, ఇందిరానగర్ ప్రాంతాల్లో బైక్‌లు, కార్లపై ఆర్సీబీ జెండాలతో అభిమానులు ప్రదర్శనలు నిర్వహించారు. దాదాపు రెండు దశాబ్దాలుగా జట్టుకు అండగా నిలిచిన విరాట్ కోహ్లీ పేరుతో నినాదాలు చేశారు. "ఈ క్షణం కోసం 18 ఏళ్లు ఎదురుచూశాం! ఇది కలో నిజమో అర్థం కావడం లేదు," అని జేపీ నగర్‌లోని ఓ స్పోర్ట్స్ బార్ బయట ఓ అభిమాని తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్ర నాయకులు కూడా ఈ సంబరాల్లో పాలుపంచుకున్నారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, "ఆర్ఆర్ఆర్.... సీసీసీ.... బీబీబీబీబీబీ.... పంజాబ్‌ను ఓడించి ఎట్టకేలకు ఐపీఎల్ ట్రోఫీని గెలుచుకున్న ఆర్సీబీకి అభినందనలు. విరాట్ కోహ్లీ 18 ఏళ్ల అంకితభావంపై ఈ విజయం నిర్మితమైంది. ప్రతి ఆర్సీబీ ఆటగాడు నిజమైన ఛాంపియన్‌లా ఆడాడు. ఇది చారిత్రక రోజు. ఈ సాలా కప్ నమ్దే!" అని పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కూడా, "18 ఏళ్ల నిరీక్షణ%ౌ% ఇది విలువైనది. ధన్యవాదాలు, ఆర్సీబీ!" అంటూ తన స్పందనను తెలిపారు. నగరవ్యాప్తంగా సంబరాలు మిన్నంటుతున్న వేళ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బెంగళూరు పోలీసులు అదనపు సిబ్బందిని మోహరించి, భద్రతను కట్టుదిట్టం చేశారు. ఆర్సీబీ విజయం కేవలం కరువు తీర్చడమే కాకుండా, నగరాన్ని ఆనందంలో ఏకం చేసింది. కష్టసుఖాల్లో జట్టుకు అండగా నిలిచిన లక్షలాది మంది అభిమానులకు ఈ విజయం కేవలం ట్రోఫీ మాత్రమే కాదు - 18 ఏళ్లుగా వారు కంటున్న కల నెరవేరిన క్షణం.

## జైషే టాప్ కమాండర్ మౌలానా ఇసార్ మృతి

ఇస్లామాబాద్: జైషే మహమ్మద్ టాప్ కమాండర్ మౌలానా అబ్దుల్ అజీజ్ ఇసార్ హతమయ్యాడు. పాకిస్థాన్‌లోని పంజాబ్ జిల్లాలో అనుమానాస్పద స్థితిలో అతను మరణించినట్టు- పలు మీడియా సంస్థలు వెల్లడించాయి. ఇండియాలో పలు ఉగ్రదాడుల ప్రధాన సూత్రధారిగా ఇసార్ ఉన్నాడు. జైషే వర్గాల సమాచారం ప్రకారం, జూన్ 2న ఇసార్ మరణించాడని, అతని మృతదేహాన్ని మంగళవారం తెల్లవారుజామున గుర్తించారని తెలుస్తోంది. గుండెపోటుతో ఆయన మరణించి ఉండచ్చని చెబుతున్నారు. అయితే నిర్దిష్టమైన కారణం ఏమిటనేది ఇంకా తెలియలేదు.

# ఖండాంతరాలు దాటుతున్న తెలంగాణ ఖ్యాతి

**అందాల పోటీలతో తెలంగాణ రైజింగ్ తెలిసింది**

**వీటిని నిర్వహించడంతో ప్రభుత్వానికి పేరు**

**చూసి తట్టుకోలేక పోతున్న బిఆర్ఎస్ బ్రదర్స్**

**మంత్రులు పొన్నం, జూపల్లిల విమర్శలు**

**హైదరాబాద్,జూన్ 3(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ ఖ్యాతి ఖండాంతరాలు దాటుతుంటే చూసి ఓర్వలేక పోతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మొదటి నెల నుంచే విపక్షాలు పిల్లి శాపనార్థాలు పెడుతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన సెక్రటేరియట్ మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. అంతర్జాతీయ అతిథులు రాష్ట్రానికి వస్తే విమర్శలు చేయడం తగదని అన్నారు. బీఆర్ఎస్ నేతలు కేటీ-ఆర్, హరీష్‌రావులకు సవాల్ చేస్తున్నా.. దీనిపై చర్చకు ఎక్కడకు రావాలి.. తెలంగాణ భవన్‌కు రావాలా అబిడ్స్ చౌరస్తాకు రావాలో చెప్పాలన్నారు. అందాల పోటీలకు రూ. 200 కోట్లు- ఖర్చు ఎక్కడ అయ్యాయో చెప్పాలని.. ఖర్చు అయినట్లు- నిరూపించాలని.. లేదంటే ముక్కు నెలకు రాయాలని మంత్రి సవాల్ చేశారు. కేటీ-ఆర్, హరీష్‌రావు చెప్పిన టైమ్‌కు చర్చకు ఎక్కడికైనా వస్తానని దీనికి వారం రోజులు సమయం ఇస్తున్నానని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ధైర్యం ఉంటే బహిరంగ చర్చకు వారు రావాలని మరోసారి ఆయన సవాల్ చేశారు. మంత్రి జూపల్లి కృష్ణారావు సెక్రటేరియట్ మీడియా పాయింట్ మాట్లాడుతూ.. మిస్ వరల్డ్ పోటీలు విజయవంతం అయ్యాయని, ఇందుకు తోడ్పాటు- అందించిన అందరికి మంత్రి కృతజ్ఞతలు చెప్పారు. మిస్ వరల్డ్ పోటీల ద్వారా తెలంగాణ టూరిజంను ప్రపంచానికి పరిచయం చేశామని, అంతర్జాతీయ పోటీ-లను చిన్న రాష్ట్రం, కొత్త రాష్ట్రం చేయగలదని నిరూపించామన్నారు. మిస్ వరల్డ్ పోటీ-ల నిర్వహణతో ఒలంపిక్స్ జరపగలమని నిరూపించామన్నారు. దీనికి ప్రతిపక్షాలు అభినందించాల్సింది పోయి... విమర్శలు చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు. మిస్ వరల్డ్ పోటీ-లకు రూ. 31 కోట్లు- ఖర్చు అయిందని.. స్పాన్సర్ల ద్వారా రూ. 21 కోట్లు- వచ్చాయని, మరో రూ. 12 కోట్లు కమిట్‌మెంట్ ఉన్నాయని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. మిస్ వరల్డ్ పోటీల కోసం రాష్ట్ర ప్రభుత్వానికి అయిన ఖర్చు రూ. 10 కోట్లు- మాత్రమేనని చెప్పారు. విపక్షాల విమర్శలను చూసి నవ్వాలో.. ఏడ్వాలో.. తెలియడం లేదన్నారు. ఒక్కో మిస్ వరల్డ్ కంటెస్టెంట్‌కు 30 తులాలు కాదు కదా.. మూడు గ్రాములు కూడా ఇవ్వలేదని చెప్పారు. హరీష్ రావు చేసిన ఆరోపణలు పచ్చి అబద్ధాలని... ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. తన రాజకీయ జీవితంలో ఏనాడు అబద్ధం చెప్పలేదని అన్నారు. విపక్షాలు ఏం మాట్లాడుతారో చూద్దామని ఇన్ని రోజులు వేచి చూశామన్నారు. చౌమల్లా ప్యాలెస్‌లో విందు ప్లేట్‌కు 1 లక్ష రూపాయల ఖర్చు అనేది అవాస్తవమన్నారు. ఒక్కో ప్లేట్‌కు 8,200 రూపాయలు మాత్రమే ఖర్చు అయిందని మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడించారు.

# ఆర్మీ జవాన్‌కు లోకేష్ అండ

**అమరావతి,జూన్ 3(జై భీమ్ న్యూస్) :**



దేశం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడే ఆర్మీ జవాన్ కు మంత్రి నారా లోకేష్ అండగా నిలిచారు. సత్యసాయి జిల్లా అమరాపురం మండలం కె.శివరంలో తన భార్య తల్లిదండ్రులకు చెందిన రెండెకరాల భూమిని కబ్జా చేశారంటూ రాష్ట్రానికి చెందిన బీఎస్ఎఫ్ జవాన్ డి.నరసింహమూర్తి జమ్మూకశ్మీర్ నుంచి సెల్ఫీ వీడియో విడుదల చేశారు.. అమరాపురం మండలం ఉదుకూరుకు చెందిన నరసింహమూర్తి దేశ సరిహద్దుల్లో జవాన్ గా విధులు నిర్వహిస్తున్నారు. వైసీపీ హయాంలో ఫీల్డ్ అసిస్టెంట్ గా పనిచేసిన నాగరాజు అనే వ్యక్తి తమ భూమిని కబ్జా చేశారని, విచారించి తగిన న్యాయం చేయాలంటూ సెల్ఫీ వీడియో ద్వారా మంత్రి నారా లోకేష్ ను జవాన్ విజ్ఞప్తి చేశారు. సదరు వీడియోపై తక్షణమే స్పందించిన మంత్రి నారా లోకేష్.. భూ సమస్యను పరిష్కరిం చాలంటూ అధికారులను ఆదేశించారు. దీంతో అధికారులు సర్వే జరిపి పోలీసుల సమక్షంలో హద్దులు నిర్ణయించడంతో సదరు భూ సమస్య పరిష్కారమైంది.

# అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా పాలన

**ఆర్థిక కష్టాలుఉన్నా అభివృద్ధి ఆగడం లేదు**

**రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**ఖమ్మం,జూన్ 3(జై భీమ్ న్యూస్):**

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఎన్నో ఆర్థిక కష్టాలు ఉన్నా అభివృద్ధి పనులు ఆపకుండా, ప్రజలకు సంక్షేమ పథకాలు నిరాటంకంగా అందిస్తామని హామీ ఇచ్చారు. నేలకొండపల్లి మండలంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరు హామీలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో చేసిన అప్పులకు అసలు, వడ్డీ కలిపి ఇప్పటివరకు రూ.6,500 కోట్లు- చెల్లిస్తున్నప్పటికీ సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నామని వివరించారు. ముఖ్యంగా రైతుల విషయంలో ప్రభుత్వం పెద్ద పీట వేసిందని చెప్పారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల్లో రూ.17,000 కోట్లు- రుణమాఫీ చేసిన దానికంటే, ఇందిరమ్మ ప్రభుత్వం కేవలం 9 నెలల్లోనే రూ.21,000 కోట్లు- మాఫీ చేసి 25 లక్షల 65 వేల మంది రైతన్నలకు లబ్ధి చేకూర్చిందని తెలిపారు. అంతేకాదు, రైతులు పండించిన సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ అందించిన ఘనత కూడా ఇందిరమ్మ ప్రభుత్వదేనన్నారు. రైతు భరోసా పథకాన్ని గత ప్రభుత్వంతో పోలిస్తే మరింత మెరుగైన విధంగా అమలు చేశామన్నారు. త్వరలోనే మళ్లీ రైతులకు రైతు భరోసా అందించనున్నట్లు- ప్రకటించారు. గత ప్రభుత్వం చేసిన మొత్తం రూ.8.19 లక్షల కోట్ల అప్పుల బాధ్యతను తమ ప్రభుత్వం మోస్తూనే, రాష్ట్ర ప్రజలకు అన్ని విధాల సంక్షేమం అందిస్తున్నామని పేర్కొన్నారు. అర్హత కలిగిన పేదవారికి విడతల వారిగా 'ఇందిరమ్మ ఇళ్లు' నిర్మించి అందిస్తామని హామీ ఇచ్చారు. చివరగా, ప్రజల మద్దతు లేకుండా రాజకీయంగా హడావుడి చేసే నేతలకు రానున్న రోజుల్లో తగిన బుద్ధి చెబుతామని, ప్రజలే వారిని తిరస్కరిస్తారని హెచ్చరించారు. ఈ సందర్భంగా ముజ్జుగూడెంలో ఏర్పాటైన పశువైద్యశాల నిర్మాణం, విధులపై మంత్రి సమీక్ష నిర్వహించారు.

# సంపాదకీయం

## వృధానీటి వినియోగం చేపట్టాల్సిందే !

అభివృద్ధి అంటే ఆర్థికాభివృద్ధి మాత్రమే అని ప్రభుత్వాలు భావిస్తున్నాయి. రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి జలవనరులు దోహదపడతాయి. వృధాగా పోతున్న నీటిని వాడుకోవాల్సిందే. బీళ్లకుమళ్లించాల్సిందే. అందుకు నదుల అనుసంధానం ముఖ్యం. ఎక్కడో ఒకచోట దీనికి అడుగు పడాలి. గోదావరి నదీ జలాలతో తెలుగు రాష్ట్రాలను సమగ్రంగా అభివృద్ధి చేయవచ్చు. అయితే ఇప్పటి వరకు కట్టిన ప్రాజెక్టులు ఏవీ గోదావరి జలాల వినియోగంలో పెద్దగా ఉపయోగపడడం లేదు. కాళేశ్వరం కేవలం ఎత్తిపోతలుకావడంతో దానివల్ల నీటిని నిల్వ చేయలేము. కేవలం పోలవరం మాత్రమే నీటిని నిల్వ చేయగలదు. విభజన చట్టంలో జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో గత ప్రభుత్వం హడావిడి చేసింది. రూ.33 వేల కోట్లతో చేయవలసిన పునరావాస పనులకు ప్రాధాన్యత ఇవ్వలేదు. నూతన ప్రభుత్వం వాస్తవాలను ప్రజలకు వివరించి, పునరావాసంతో సహా ప్రాజెక్టును పూర్తి చేయాలి. గోదావరి నదీ జలాలను కృష్ణానదికి తరలింపుపై నిపుణులతో, అఖిలపక్షాలతో చర్చించిన తరువాత నిర్ణయాలు చేయాలి. బనకచర్లపై అనుమానాలు తొలగించాలి. కేంద్రానికి నివేదిక సమర్పించిన ఎపి ప్రభుత్వం తెలంగాణతో కూడా చర్చించి అనుమానాలు నివృత్తిచేసుకోవాలి. నీటిని ఉపయోగించడం వల్ల కలిగే ప్రయోజనాలు చర్చించాలి. ఇకపోతే ఉత్తరాంధ్రాలో వంశధార, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టుల ను పూర్తి చేయాలి. ప్రకాశం జిల్లాకు ప్రాణప్రదమైన వెలిగొండ ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి. కానీ ఆ దిశగా కార్యాచరణ సాగలేదు. 1956లో ఏర్పడిన ఉమ్మడి రాష్ట్రంలో అభివృద్ధిని హైదరాబాద్ చుట్టూ కేంద్రీకృతం చేశారు. ప్రభుత్వరంగంలో భారీ పరిశ్రమలు, ఫార్మాస్యూటికల్ కంపెనీలు, ఐ.టి పరిశ్రమలు, కేంద్ర కార్యాలయాలన్నీ హైదరాబాదు లోనే అభివృద్ధి చేశారు. రాష్ట్ర విభజన తరువాత చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రాజధాని అమరావతి పేరుతో కేంద్రీకరణకు పూనుకున్నది. రాజధాని నిర్మాణానికి 33 వేల ఎకరాల భూసమీకరణ, నవ నగరాల నిర్మాణ ఆలోచనలు, సింగ్‌పూర్ కంపెనీలతో స్టార్టప్ ఒప్పందం, స్విస్ ఛాలెంజ్ పద్ధతి, ప్రైవేటు సంస్థలకు భూముల కేటాయింపు మొదలైన చర్యలన్నీ చేపట్టింది. ఉత్తరాంధ్రలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, రాయలసీమలో కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాలను వెనుకబడిన జిల్లాలుగా ప్రకటించి, ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని విభజన చట్టంపేర్కొన్నది. ఇతర జిల్లాలలో కూడా అనేక ప్రాంతాలు వెనుకబడి వున్నాయి. ప్రకాశం, గుంటూరు జిల్లాలో పల్నాడు ప్రాంతం, తూర్పు గోదావరి జిల్లాలో ఏజెన్సీ ప్రాంతం, పశ్చిమ గోదావరి జిల్లాలో గిరిజన ప్రాంతం, కృష్ణా జిల్లాలో ఎ. కొండూరు, గంపల గూడెం వంటి ప్రాంతాలు వెనుకబడి వున్నాయి. విభజన చట్టంలో చెప్పిన విధంగా కడప ఉక్కు కర్మాగారం, దుగ్గరాజపట్నం/ రామాయపట్నం ఓడరేవు ప్రభుత్వ రంగంలో నిర్మాణం జరగాలి. వ్యవసాయాధారిత పరిశ్రమలు నెలకొల్పాలి. నీటి వనరుల ఆధారంగా వ్యవసాయం, వెనుకబాటు తనం ఆధారంగా పరిశ్రమలు స్థాపించి నప్పుడే సమగ్ర అభివృద్ధి జరుగుతుంది. అందుకు చంద్రబాబు ప్రభుత్వం కంకణం కట్టుకోవాలి. ఇకపోతే కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత మళ్లీ రాజధాని అమరావతికి ప్రాణప్రతిష్ట జరగడంతో పాటు..టెండర్లు ఖరారు కావడంతో పనులు వేగంగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం నడుం బిగించింది. రాజధాని అన్నది రాష్ట్రానికి, దేశానికి వెన్నముక లాంటిది. అదే లేకుంటే ఏం జరిగిందో గత ఐదేళ్ల జగన్ పాలనలో చూశాం. రాజధాని నిర్మిణం పూర్తయివుంటే ఆర్థిక లావాదేవీలు సాగుతాయి. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగు తాయి. ఇవేవీ పట్టని జగన్ ఐదేళ్ల పాటు రాజధాని పేరుతో డ్రామాలు ఆడారు. రాష్ట్ర విభజన జరిగి దశాబ్దం దాటింది.రెండు రాష్ట్రాల్లో పనితీరులో భేదం స్పష్టంగా కనిపిస్తోంది. ఉమ్మడి రాజధానికి కాలం చెల్లడంతో ఎపికి అమరావతిని చంద్రబాబు ప్రతిపాదించారు.ఆయన ఏది చూసినా ముందుచూపుతో చేస్తారు. భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా చేస్తారు. అందుకు హైదరాబాద్‌లో ఐటి విస్తరణకు వేసిన పునాది చూడవచ్చు. ఇవాళ హైదరాబాద్ ఇంతగా అభివృద్ధిలో దూసుకుపోవడానికి చంద్రబాబు వేసిన తొలి అడుగే అని చెప్పక తప్పదు. ఐదేళ్ల జగన్ పాలనలో రాజధాని లేని రాష్ట్రంగా మిగిలిపోయింది. ఉమ్మడి ఎపితో పోలిస్తే తెలంగాణలో కొన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కళ్లకు కట్టాయి. ఉమ్మడి హైదరాబాద్‌లో పదేళ్లు ఉండే వీలున్నా..అమరావతి కోసం ఆనాటి సిఎం చంద్రబాబు మకాం మార్చారు. అమరావతి కోసం నానా కష్టాలు పడ్డారు. అద్భుత నగరంగా.. హైదరాబాద్‌ను తలదన్నేలా నిర్మించాలన్న సంకల్పాన్ని ప్రకటించారు. కానీ ఆయన కలలు కల్లలు అయ్యాయి. అధికారం కోల్పోవడంతో అమరావతని కాలదన్నారు. హైదరాబాద్ లో జరిగిన అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని మరో విశ్వనగరం నిర్మించాలన్న చంద్రబాబు కలలు సాకారం కాలేదు. ఇప్పుడు తిరిగి కూటమి అధికారంలోకి రావడంతో రానున్నమూడేళ్ల కాలంలో అమరావతి పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్దం అయ్యాయి. అమరావతితో పాటు, పోలవరం పూర్తి చేస్తే ఎపికి మహర్దశ పట్టనుంది. ఇదే సందర్భంలో గత జగన్ ప్రభుత్వంలో కాకుండా..అభివృద్ధి పేరుతో డబ్బుల పందేరానికి ఇక చెల్లుచీటి పలకాలి. లేకుంటే ఖజానా గుల్ల కాగలదు. ఎపిలో దశాబ్ద కాలంగా రాజధాని లేకుండా నెట్టుకు వచ్చారు.. రాజధాని ఏదంటే చెప్పలేని దైన్యంలో ప్రజలు ఉన్నారు. అమరావతి ఆగిపోయింది. పోలవరం నిలిచి పోయింది. భోగాపురం వరుసగా శంకుస్థాపనలకే పరిమితం అయ్యింది. ఈ క్రమంలో మళ్లీ అన్నీ పనులు వేగంగా పుంజుకుంటున్నాయి. రానున్న ఐదేళ్లలో ఎపి రూపురేఖలు మారుతాయనడంల సందేహం లేదు. మచిలీపట్టణం తదితర పోర్టులకు కూడా ఇప్పుడే అడుగులు పడ్డాయి. పదేళ్లలో ఎక్కడా గుర్తించదగ్గ అభివృద్ధి కానరాలేదు. ఓ రకంగా తెలంగాణతో పోలిస్తే అన్నింటా వెనకబాటే కనిపిస్తోందన్న విమర్శలు వెల్లువెత్తాయి. అందుకే ప్రజలు తిరిగి తెలుగుదేశం కూటమికి అధికారం కట్టబెట్టారు. తెలంగాణలో 24 గంటల కరెంట్ అందుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సిఎం రేవంత్ కూడా అభివృద్ధిపై స్పష్టమైన విజన్‌తో ముందుకు సాగుతున్నారు. గతంలో టిడిపి అధికారంలో ఉండగా చేపట్టిన అమరావతిలో అసలు నిర్మాణాలు జరగలేదని, డబ్బు వృధా చేశారని అన్న వాదనలను తరవాత వచ్చిన జగన్ ప్రభుత్వం ముమ్మరం చేసింది. అలాగే విశాఖకు రాజధాని తరలింపు ప్రక్రియను ముమ్మరం చేసింది. మూడు రాజధానులంటూ కనీసం ఒక్క రాజధానిని కూడా ప్రకటించలేక పోయారు. దీనికితోడు రైతులు ఆందోళనలు కొనసాగుతున్నా పట్టించుకోలేదు. భూములిచ్చిన రైతులు మోసపోయారు. ఆ భూముల్లో పేదలకు పట్టాలు ఇవ్వడంతో ఇప్పుడు రైతులు పరిస్థితి కక్కలేక మింగలేక అన్న చందంగా మారింది. తమ భూములను తమకిమ్మని అడిగే ధైర్యం కూడా లేకుండా పోయింది. నవ్యాంధ్ర మొదటి ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఎన్నికైన తర్వాత రాజధాని అమరావతి నిర్మాణం కోసం రైతుల నుండి వేలఎకరాలు సమీకరించారు. నిర్మాణాలు చేపట్టినా, పూర్తి చేయడంలో తీవ్ర అలసత్వం చూపించారు. దీంతో ఎక్కడి వక్కడే ఆగిపోయాయి. ఈలోపు జగన్ ముఖ్యమంత్రి అయ్యారు. అమరావతిని పక్కన పడేశారు. కేవలం డైరెక్ట్ మనీ ట్రాన్స్‌ఫర్ అన్నదే అబివృద్ధి అన్నచందంగా సాగింది.

# తొలకరితో సాగుకు రైతుల సన్నద్ధం

**విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలి**

**కర్నూలు,జూన్3(జై భీమ్ న్యూస్):**



ఖరీఫ్ సీజన్ ఈ నెల నుంచే ప్రారంభం అవుతుంది. తొలకరి వర్షాలు పడడంతో రైతులు ఖరీఫ్ సేద్యాన్ని ప్రారంభించేందుకు రంగంలోకి దిగారు. ఇంకా ధాన్యం అమ్ముడు పని రైతులు అలు అసవ్ధలు పడుతూనే కొత్త సాగుకు సిద్ధపడుతున్నారు. పంటల సాగు నిమిత్తం పెట్టుబడుల కోసం రైతుల వేట ప్రారంభం అవుతుంది.ఖరీఫ్ సీజన్ ఒకే సారి ప్రారంభం కావడంతో రైతులకు ఏటా భారం పడుతుంది. వ్యవసాయానికి సంబంధించి జూన్ నెల రైతులను కలవర పెడుతుంది. ఖరీఫ్ సీజన్ ఈ సమయంలోనే ప్రాంభం అవుతుంది. తొలకరి చినుకుల రాకతో పొలం పనులు ప్రారంభం అవుతాయి. ఇప్పటికే కురిసిన ముందస్తు వర్షాలతో రైతులు వేసవి దుక్కుల పనుల్లో నిమగం అయ్యారు. రాయలసీమలో సబ్సిడీ వేరుశనగ విత్తనకాయలకు సంబంధించి రిజస్ట్రేషన్ పనులు మొదలయ్యాయి. గతేడాది సరిగా పంటలు చేతికందక పెట్టుబడులు కూడా చేతికి రాలేదు. ఉద్యానవన రైతులు కూడా దిగుబడులు రాక నష్టాలను చవిచూశారు. ఈ నేపథ్యంలో రైతుల చేతిలో చిల్లిగవ్వలేకుండానే వ్యవసాయ పనులను ప్రారంభించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. విత్తనాలు, పురుగు మందుల కొనుగోలు, పొలం పనులు, కూలీలు ఇతరత్రా వాటికి ఎకరాకు రూ.30వేల వరకు పెట్టు-బడులు ఖర్చు చేయాల్సి ఉంది. చేతిలో చిల్లిగవ్వ లేక రైతులు పంట సాగుకోసం అప్పులు చేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఇక అన్నదాత సుఖీభవ అమలు కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఇప్పటి వరకు రైతుకు ఎలాంటి సాయం అందలేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఖరీఫ్ పెట్టు-బడి రాయితీ కింద ఎకరాకు రూ.20వేలు సాయం అందించి పంట సాగును ప్రోత్సహించాలని రైతులు కోరుతున్నారు.

# అన్ని ప్రాంతాల్లో సమగ్రాభివృద్ధి

**దళిత, గిరిజనుల పురోగతికి ప్రాధాన్యం**

**కౌలురైతులకు అండగా నిలవాలి**

**విజయవాడ,జూన్3(జై భీమ్ న్యూస్):**

సమాజంలో అన్ని తరగతుల ప్రజలు, వివిధ సామాజిక వర్గాలు అభివృద్ధి చెందితే సమ్మిళిత అభివృద్ధి అవుతుంది. అన్నివర్గాల సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలి. ముఖ్యంగా కేవలం పెన్షన్ల పంపిణీ, కిలో రూపాయి బియ్యం వంటివే అభివృద్ధి కావు. ఇవి ఓ రకంగా అభివృద్ధిని దెబ్బతీసేవిగానే చూడాలి. సంక్షేమంతో పాటు అభివృద్ధి జరిగినప్పుడే ఆర్థిక పురోగతి సాధ్యం. ఆంధ్రప్రదేశ్‌లో 17 శాతం దళితులు, 6 శాతం గిరిజనులు, 9 శాతం మైనారిటీలు, 47 శాతం బి.సిలు ఉన్నారు. సబప్లాన్ ఉన్నప్పటికి దళితులు, గిరిజనుల అభివృద్ధి ఆశించిన విధంగా లేదు. డెల్టా ప్రాంతాలలో దళితులకు కనీసం స్మశానాలు కూడా లేని ఎన్నో గ్రామాలు ఉన్నాయి. గిరిజన ప్రాంతాలలో వైద్య సదుపాయాలు అందక కిలోమీటర్ల దూరం నడచి వెళుతున్నారు. ఇవన్నీ పట్టింపులేని అంశాలుగా మారాయని లెఫ్ట్ నేతలు మండిపడుతున్నారు. రాష్ట్రంలో సహజ వనరులను ఉపయోగించుకొని సుస్థిర అభివృద్ధి సాధించాల్సిన అవసరం ఉందని సిపిఐ నేత రామకృష్ణ అన్నారు. సహజ వనరులు దోపిడీ చేయడానికి అభివృద్ధి పేరుతో పర్యావరణ విధ్వంసానికి ప్రయత్నం జరుగుతున్నది. రాష్ట్రంలో కడప జిల్లాతో సహా అనేక ప్రాంతాలలో జరుగుతున్న మట్టి,యేరునియం తవ్వకాలు దీనికి ఒక ఉదాహరణ. ఉత్తరాంధ్రలో బాక్సైట్ గనులను దోపిడీ చేయడానికి కొందరు ప్రయత్నిస్తున్నారు. ఇసుక మాఫియా ప్రకృతిని, నదులను నాశనం చేస్తున్నది. అటవీ ప్రాంతాన్ని విధ్వంసం చేస్తున్నారు. రాష్ట్రంలో అటవీ ప్రాంతం 19 శాతం మాత్రమే ఉన్నది. పర్యావరణ సమతుల్యానికి 33 శాతం అడవులు అవసరం. ప్రకృతి వనరులను కాపాడుకొంటూ భావితరాలకు ఉపయోగపడే విధంగా సుస్థిర అభివృద్ధి కొనసాగించాలి. భూసమస్యలపై నియమించిన కోనేరు రంగారావు కమిటీ సిఫార్సులు అమలు జరగలేదు. భూ కేంద్రీకరణ కొనసాగుతూనే ఉన్నది. భూ పంపిణీ గురించి ప్రభుత్వాలు మాట్లాడడం లేదు. రైతు ఆత్మహత్యలు కొనసాగుతున్నాయి. ఆత్మహత్యలు చేసుకున్న వారిలో కౌలు రైతులే ఎక్కువ. 2011లో చేసిన కౌలు రైతుల రక్షణ చట్టం కౌలు రైతుల ప్రయోజనాలను కాపాడలేక పోయింది. భూయజమానులు కౌలు రైతులతో రాత పూర్వక ఒప్పందానికి సిద్ధంగా లేరు. రైతు భరోసా పథకం కూడా కౌలు రైతులకు ఉపయోగకరంగా లేదు. దళితులు, గిరిజనులు మొదలగు సామాజిక వర్గాల అభివృద్ధి భూ సమస్యతో ముడిపడి ఉన్నది. విద్యారంగంలో రెండు సమాంతర వ్యవస్థలు కొనసాగుతున్నాయి. బడికి వెళ్లే 70 లక్షల మంది పిల్లలలో 38 లక్షల మంది ప్రభుత్వ పాఠశాలలో, 32 లక్షల మంది ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలను, ప్రభుత్వ విద్యారంగాన్ని పటిష్ట పరచాలి. 'అమ్మ ఒడి' వంటి పథకాలు విద్యా రంగంలో మౌలిక మార్పులకు దోహదపడవు. ఉన్నత విద్యారంగం, ఇంటర్ విద్యను మార్కెట్ శక్తుల నుంచి విముక్తి చేయాలన్న సూచనలు ఉన్నాయి. వైద్య, ఆరోగ్య రంగంలో రాష్ట్రంలో 1134 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 21 బోధన ఆస్పత్రులు, ఏరియా ఆస్పత్రులు పని చేస్తున్నాయి. ప్రభుత్వ ఆస్పత్రులలో మౌలిక వసతులు, డాక్టర్ల కొరత సమస్యలు వున్నాయి. ఆరోగ్యశ్రీ ఉన్నప్పటికీ ప్రజలకు ఉపశమనం లేదు. ప్రభుత్వం ఆస్పత్రులను పటిష్ట పరచాల్సి ఉంది. రాష్ట్రంలో సమగ్రాభివృద్ధి సాధించాలంటే వివిధ ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేయాలి.

# నటుడు కమలహాసన్‌పై హైకోర్టు ఆగ్రహం

**మీరేమైనా చరిత్రకారులు అనుకుంటున్నారా?**

**ప్రజల మనోభావాలు దెబ్బతీసే హక్కు మీకెక్కడిది**

**క్షమాపణలు చెప్పలేని వారు..చిత్రం ఆపొద్దని అగడమేంటి?**

**బెంగళూరు,జూన్3(జై భీమ్ న్యూస్):**

క్షమాపణలు చెబితే సమస్య సమసిపోయే దానికి ఎందుకీ పట్టుదల అంటూ నటుడు కమలహాసన్‌పై కర్నాటక హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. క్షమాపణలు చెప్పనప్పుడు వ్యాఖ్యలు ఎందుకు చేయాలని కూడా ప్రశ్నించింది. ఇలాంటి వ్యాఖ్యలు చేయడానికి మీరేమైనా చరిత్రకారులా అని నిలదీసింది. 'థగ్ లైఫ్' విడుదలను నిషేధించాలని కోరుతూ కర్ణాటక ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కేఎఫ్‌సీసీ కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, మంగళవారం దీన్ని విచారించిన హైకోర్టు కమల్ హాసన్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎంత పెద్ద నటుడైనప్పటికీ ప్రజల మనోభావాలను దెబ్బతీసే హక్కు ఆయనకు లేదని హెచ్చరించింది. ఈ అంశంపై తీవ్రంగా స్పందించింది. అతడి వ్యాఖ్యలకు ఆధారాలను అడిగింది. 'ఒక్క క్షమాపణ చెబితే అన్నీ పరిష్కారమయ్యేవని' వ్యాఖ్యానించింది. మీరు కమల్‌హాసన్ కావచ్చు లేదా మరెవరైనా కావచ్చు. ప్రజల మనోభావాలను దెబ్బతీయలేరు. ఒక ప్రజాప్రతినిధిగా అలాంటి ప్రకటన చేయకూడదు. మీ కామెంట్స్ వల్ల అశాంతి ఏర్పడింది. కన్నడ ప్రజలు మిమ్మల్ని క్షమాపణలు మాత్రమే అడిగారు. మీరు ఏ ప్రాతిపదికన ఆ ప్రకటన చేశారు? మీరు ఏమైనా చరిత్రకారులా? లేక భాషావేత్తనా? ఎందుకు అలాంటి వ్యాఖ్యలు చేశారని కమల్‌హాసన్‌ను హైకోర్టు ప్రశ్నించింది. క్షమాపణ చెప్పే ఉద్దేశం లేకపోతే, కర్ణాటకలో సినిమా విడుదల ఎందుకని ప్రశ్నించింది. క్షమాపణ చెప్పని పక్షంలో కర్ణాటకలో సినిమాను ఎందుకు ప్రదర్శించాలనుకుంటున్నారు? వదిలేసేయండి. భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ హద్దులు దాటి, ప్రజల మనోభావాలను దెబ్బతీయకూడదు కదా. మీరు క్షమాపణ చెబితే ఏ సమస్యా ఉండదు. మీ సినిమాను ప్రదర్శించటం ద్వారా కర్ణాటక నుంచి కూడా మీరు రూ.కోట్లలో ఆదాయాన్ని పొందవచ్చని కోర్టు పేర్కొంది. కమల్‌హాసన్ ఉద్దేశ పూర్వకంగా ఆ వ్యాఖ్యలు చేయలేదని ఆయన తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకురాగా, 'పరిస్థితుల కారణంగా బాధితుడయ్యే వ్యక్తికీ, వాటిని సృష్టించే వ్యక్తికీ మధ్య చాలా తేడా ఉంది. ఇప్పటికే కమల్‌హాసన్ బాహాటంగా తన అభిప్రాయాన్ని ప్రకటించారు. దాన్ని మీరు ఇప్పుడు కప్పిపుచ్చలేరు. మిగిలింది క్షమాపణలు చెప్పడమే' అని కోర్టు వ్యాఖ్యానించగా, కమల్‌హాసన్ పరిస్థితిని చక్కబరిచేందుకే ప్రయత్నించినా, అది పక్కదారి పట్టిందని ఆయన తరఫు న్యాయవాది అన్నారు. దీనిపై న్యాయమూర్తి స్పందిస్తూ 'కావచ్చు. కానీ, కారణం ఎవరు? మీరే పరిస్థితి చేయిదాటిపోయేలా చేశారు. ఇప్పుడు మీ సినిమాను రక్షించాలని కోరుతున్నారని కోర్టు వ్యాఖ్యానించింది. ఇటీ-వల జరిగిన 'థగ్ లైఫ్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో తమిళం నుంచి కన్నడ పుట్టిందంటూ కమల్ హాసన్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారానికి కారణమయ్యాయి. దీంతో ఆయన వ్యాఖ్యలపై అధికార, విపక్ష పార్టీలతో పాటు- కర్ణాటక ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కూడా తీవ్రంగా స్పందించాయి. ఈ క్రమంలోనే 'థగ్‌లైఫ్'ని కర్ణాటకలో నిషేధించాలని కోరుతూ కేఫ్‌సీసీ హైకోర్టును ఆశ్రయించింది.

# భారత్‌తో సంబంధాలు పునరుద్ధరించాలి

**వేర్పాటువాదులకు మద్దతు ఇవ్వరాదు**

**కెనడా మాజీ ప్రధాని స్టీఫెన్ హార్పర్**

**న్యూఢిల్లీ,జూన్3(జై భీమ్ న్యూస్):**

గతంలో ట్రుడో ప్రభుత్వ హయంలో భారత్‌తో సంబంధాలు దెబ్బతిన్న నేపథ్యంలో వాటిని చక్కదిద్దుకునే ప్రయత్నాలు కనిపిస్తున్నాయి. భారత్‌ను టార్గెట్ చేస్తున్న వేర్పాటువాద శక్తులతో సంబంధాలు తెంచుకోవాలని కెనడా మాజీ ప్రధాని స్టీఫెన్ హార్పర్ ఆ దేశంలోని రాజకీయ పార్టీలకు సూచించారు. భారత్‌ను విభజించాలని చూసే అరాచక శక్తులకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిదని రాజకీయ పార్టీలకు సూచించారు. కెనడాలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ.. ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దేశంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలనుకునే ఏ పార్టీ అయినా భారత్‌తో సమస్యలు సృష్టించిన వేర్పాటువాదులతో సంబంధాలు తెంచుకోకపోతే న్యూదిల్లీతో.. కెనడా ఎప్పటికీ స్నేహపూర్వక మైన, బలమైన సంబంధాలను కొనసాగించలేదన్నారు. వేర్పాటువాదులతో సంబంధాలు తెంచుకోవడానికి ఇప్పటివరకు వివిధ రాజకీయ పార్టీలు ఎందుకు ఆలస్యం చేశాయో తనకు తెలియదని హార్పర్ అన్నారు. తన పదవీకాలంలో ఇటువంటి విషయాలకు దూరంగా ఉన్నామని.. ప్రస్తుత రాజకీయ పార్టీలు కూడా అదే విధానాన్ని పాటిస్తాయని తాను భావిస్తున్నానని తెలిపారు. ఎన్నోఏళ్లుగా కెనడాకు మిత్ర దేశంగా ఉన్న భారత్‌తో తిరిగి బలమైన సంబంధాలు ఏర్పరుచుకోవాలంటే ఇప్పటివరకు కెనడాకు, భారత్‌కు ఉన్న సమస్యలను పరిష్కరించుకోవాలని, జిహాదీలు, యాంటీ-సెమిట్‌లు, ఖలిస్థానీలు వంటి విభజన సమూహాలను ప్రోత్సహించడం ఆపాలన్నారు. ఇవి మాత్రమే ఇరుదేశాల మధ్య ఉన్న సమస్యలకు పరిష్కారమని పేర్కొన్నారు. కన్జర్వేటివ్ పార్టీ నాయకుడు హార్పర్ 2006 నుంచి 2015 వరకు కెనడా ప్రధానమంత్రిగా ఉన్నారు. 1985 జూన్ 23న ఖలిస్థానీ ఉగ్రవాదులు ఎయిర్ ఇండియా విమానం కనిష్కపై బాంబు దాడి చేసిన ఘటనపై ఆయన ప్రధానిగా ఉన్న సమయంలో ఒక విచారణ కమిషన్‌ను ఏర్పాటుచేశారు. రి-టైర్డ్ జస్టిస్ జాన్ మేజర్ నేతృత్వంలోని ఆ కమిషన్ జులై 16, 2010న తన నివేదికను సమర్పించింది. ఈ దాడికి దారితీసిన వైఫల్యాలకు తమ ప్రభుత్వం తరఫున అప్పట్లోనే భారత్‌కు క్షమాపణలు తెలిపారు. దశాబ్దాలతరబడి మిత్ర దేశాలుగా ఉన్న భారత్, కెనడాల మధ్య గత కొంతకాలంగా సంబంధాలు దెబ్బతిన్నాయి. ట్రూడో అధికారంలో ఉన్న సమయంలో ఖలిస్థానీ ఉగ్రవాది హర్‌దీప్‌సింగ్ నిజ్జర్ హత్యలో భారత్ హస్తం ఉందంటూ ఆయన ఆరోపించడంతో.. భారత్, కెనడాల మధ్య ఉద్రిక్తతలు చెలరేగాయి. అనంతరం కెనడా ఎన్నికల్లో జోక్యం చేసుకోవడానికి భారత్ యత్నిస్తోందంటూ కెనడియన్ సెక్యూరిటీ- ఇంటెలిజెన్స్ సర్వీసు డిప్యూటీ డైరెక్టర్ సంచలన ప్రకటన చేశారు. దీంతో ఇరుదేశాల మధ్య దూరం మరింత పెరిగింది. కెనడా ప్రధానిగా ఉన్న మార్క్ కార్నీ ఎన్నికయిన తర్వాత ఆయన మాట్లాడుతూ.. భారత్‌తో సంబంధాలు పునరుద్ధరించుకోవడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పుడు మాజీ ప్రధాని వ్యాఖ్యలు కూడా తోడవ్వంతో సంబంధాల పునరుద్దరణలో అడుగు పడ్డట్లుగానే భావిస్తున్నారు.

## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ హన్మకొండ జిల్లా అధ్యక్షునిగా బొచ్చు చందర్




**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ హన్మకొండ జిల్లా అధ్యక్షునిగా పరకాలకు చెందిన బొచ్చు చందర్ ను నియమించిన తెలిపారు. మంగళవారం హనుమకొండ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డికి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కి, టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్యకి, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డికి, రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి సుంకరి శ్రీనివాస్ రెడ్డికి, కాంగ్రెస్ సేవాదళ్ సీనియర్ నాయకులు దాడబోయిన మీరస్వామి కి బొచ్చు చందర్ కృతజ్ఞతలు తెలిపారు ఈ సమావేశంలో పాలకుర్తి శ్రీనివాస్, నిట్టె బాలరాజు, చిన్నాల గోనెల్ పాల్గొన్నారు.

## నిజాయితీగా పని చేయాలి

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**



**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

నిజాయతీగా పనిచేస్తూ పోలీస్ శాఖకు కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తూ ఎస్ఐగా పదోన్నతి పొందిన జనార్దన్, నారాయణ, సీతారాములు సీపీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలను అందజేశారు. పోలీసులపై ప్రజలకు నమ్మకం కలిగేలా విధులు నిర్వహించాలని సీపీ ఎస్ఐలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పరిపాలన విభాగం అదనపు డీసీపీ రవి పాల్గొన్నారు.

## చోరీలపై ఫోకస్ పెట్టండి

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్**

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**






పోలీస్ స్టేషన్ల పరిధిలో చోరీల నియంత్రణపై ప్రతి పోలీస్ అధికారి నజర్ పెట్టాలని వరంగల్ కమిషనర్ అధికారులకు పిలుపు నిచ్చారు. వరంగల్ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో నిర్వహించారు. వరంగల్ కమిషనరేట్ చెందిన పోలీస్ అధికారులు పాల్గొన్న ఈ సమీక్షా సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా ఆస్తి నేరాలపై సమీక్షా జరిపారు. ఇందులో ప్రధానంగా పెండింగ్ చోరీ కేసుల్లో నిందితుల అరెస్ట్, సోమ్ము రికవరీ, పెండింగ్ లో వున్న చోరీ కేసులు, నిందితుల అరెస్ట్ పై సీపీ సమీక్ష జరపడం తో పాటు, సుధీర్ఘ కాలంగా పెండింగ్‌లో వున్న ఇతర కేసులపై సమీక్ష జరిపడంతో పాటు పెండింగ్‌కు గల కారణాలను పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకోని, కేసుల పరిష్కారం కోసం తీసుకోవాల్సిన చర్యలను పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణకై సిసి కెమెరాల ఏర్పాటుకు ప్రజలను భాగస్వాములను చేయడంతో సిసి కెమెరాల ప్రాధాన్యతపై ప్రజలకు అవగహన కల్పించాలని. నేరాలకు సంబంధించి అధికారులు దర్యాప్తు సమయంలో టెక్నాలజీతో పాటు శాస్త్రీయ పద్ధతిలో దర్యాప్తు చేపట్టాలని, చోరీలపై పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రజలకు అవగాహన కల్పించాలని ముఖ్యంగా వాహనాల చోరీలకు సంబంధించి వాహనాలను ఇంటిలో పార్కింగ్ చేసుకోనే విధంగా ప్రజలకు సూచించాలని సీపీ తెలియజేసారు. రాబోవు బక్రీద్ పండుగను దృష్టి లో పెట్టుకొని మూగజీవాల రవాణా పై ప్రత్యేక దృష్టి పెట్టడం పాటు, పండుగ వేళ దర్గాల వద్ద పతిష్టమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేయాలని.వరంగల్ కు వున్న కీర్తి ప్రతిష్టలకు తగ్గట్లుగా పోలీసింగ్ వుండాలి. ప్రతి పోలీస్ బేసిక్ పోలీసింగ్ పై దృష్టి పెట్టాలని పోలీస్ కమిషనర్ అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో డీసీపీలు షేక్ సలీమా, రాజమహేంద్రనాయక్, అంకిత్‌కుమార్, జనగాం ఏఎస్పీ చైతన్య, అదనపు డిసిపిలు రవి, సురేష్‌కుమార్‌తో పాటు ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్నారు.

# ఆగమ సంస్కృత విద్యాలయం భవనానికి మంత్రి, ఎమ్మెల్యేలచే శిలాన్యాసం





**వరంగల్ జై భీమ్ న్యూస్**

చరిత్ర ప్రసిద్ధిగాంచిన వరంగల్ మహానగరంలో శ్రీ భద్రకాళీ దేవస్థానానికి నాలుగు వైపులా నిర్మాణం జరుగుచున్న మాడవీధులతోపాటు నిర్మాణం జరుపవలసిన నాలుగు రాజగోపురాలకు శ్రీ భద్రకాళీ సాంగవేద ఆగమ సంస్కృత విద్యాలయం భవనానికి బుధవారం దేవాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ, ఎంఎల్ఏ నాయిని రాజేందర్ రెడ్డి వరంగల్ పశ్చిమ నియోజక వర్గ శాసనసభ్యులు చేతుల మీదుగా శిలాన్యాసం జరుపబడుతుంది. ఈ సందర్భంగా తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ ధార్మిక సలహాదారు ఆర్. గోవింద హరి ఆలయాన్ని సందర్శించారు. వీరి వెంట తెలంగాణా రాష్ట్ర ప్రధాన స్థపతి వల్లీనాయగం, తెలంగాణా రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ కె. దుర్గా ప్రసాద్ తదితరులున్నారు. ఆలయానికి విచ్చేసిన గోవిదం హరికి ఆలయ సహాయ కమీషనర్, ఈఓ కె. శేషుభారతి, ప్రధానార్చకులు శ్రీభద్రకాళి శేషులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. ముందుగా వల్లభ గణపతిని దర్శించి అనంతరం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం ఆలయ స్నపన మండపంలో శ్రీ గోవింద హరికి ప్రధానార్చకుల ఆధ్వర్యవమున వేదపండితులు, అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రాలను బహూకరించి ప్రసాదములు అందజేశారు. తదుపరి వేదవిద్యాలయం, రాజగోపురాలు నిర్మాణం జరుపబడే స్థలాలు, వాటి వాస్తు తదితరర అంశాలను పరిశీలించి కార్యనిర్వహణాధికారికి తగు సూచనలు జారీచేశారు.

# ఇందిరమ్మ ప్రభుత్వంలో నిరుపేదలకు ఇండ్లు





**ఐనవోలులో అభివృద్ధి సంక్షేమ, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ఇందిరమ్మ ప్రభుత్వం నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. మంగళవారం హన్మకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాల ఆవరణలో వర్ధన్నపేట నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా తనను గెలిపించిన వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే అభివృద్ధి సంక్షేమ పథకాలను నియోజకవర్గ ప్రజలకు అందించేందుకు ఎల్లప్పుడు కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాల కోసం ఎవరికీ ఒక్క రూపాయి ఇవ్వొద్దని, ఎవరైనా తీసుకుంటే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఇందిరమ్మ ఆలోచన రోటి కపడా, మకాన్ అని, నిరుపేదలకు వాటిని అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇల్లు లేని గ్రామాలు లేవని, ఇన్నేళ్ల తర్వాత మళ్లీ ఇందిరమ్మ ప్రభుత్వంలో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందన్నారు. 60 వేల పైగా ఉద్యోగాలు ఇచ్చిన ప్రభుత్వం తమదని అన్నారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఇందిరమ్మ కమిటీలను వేసి అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. ఇండ్లు నిర్మించుకునే నిరుపేదలకు సహకారం అందించాలని కోరారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకునేందుకు మహిళా సంఘాల ద్వారా అప్పు ఇప్పించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. లబ్ధిదారుల్లో ఎవరికైనా బ్యాంకు ఖాతాలు లేనట్లయితే తన సొంత ఖర్చులతో బ్యాంకు ఖాతాను తీసి ఇచ్చే విధంగా తోడ్పాటున అందిస్తానని పేర్కొన్నారు. మండలంలోని వివిధ గ్రామాల చెందిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలనుకుంటున్న లబ్ధిదారులకు ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు అభినందనలు తెలిపారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఐనవోలు మండలంలోని వివిధ గ్రామాల్లో చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు 336 మంజూరు పత్రాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారులు రెండు రోజుల్లో ఇండ్ల నిర్మాణాలకు ముగ్గు పోసుకోవాలన్నారు. ఇచ్చిన ప్లాన్ ప్రకారం ఇండ్లు కట్టుకోవాలన్నారు. ఎక్కువ విస్తీర్ణంలో ఇండ్లు నిర్మాణం అప్పుచేసి కట్టుకుంటే ఇబ్బందులు పడతారని, ప్రభుత్వం సూచించిన విధంగా 400 స్క్వేర్ ఫీట్ల నుండి 600 వరకు ఇండ్లు నిర్మించుకోవాలన్నారు. ప్రభుత్వం సూచించిన నియమ నిబంధనల మేరకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలన్నారు. ఇండ్లు నిర్మాణం చేసుకుంటున్న లబ్ధిదారులు హౌసింగ్ ఏఈ, పంచాయతీ కార్యదర్శి సలహాలు తీసుకోవాలన్నారు. ఇల్లు నిర్మాణ ప్రతి దశలో బిల్లులు వస్తాయన్నారు. ప్రతి మండలంలో మహిళా సమాఖ్యల ద్వారా అప్పుగా 50 వేలు, లక్ష రూపాయల వరకు అందించాలని ఆదేశించినట్లు తెలిపారు. మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారులు ఇండ్లు త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా టెస్కాబ్ ఛైర్మన్ రవీందర్ రావు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా నిరుపేదలు ప్రభుత్వం ఇచ్చే ఇండ్ల కోసం ఎదురు చూస్తున్నారని, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం ఎమ్మెల్యే, కలెక్టర్ చేతుల మీదుగా జరగడం సంతోషంగా ఉందన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా ఇండ్లు అందించేందుకు ప్రభుత్వం పారదర్శకంగా మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల పక్షపాతి అని, ఒకే దఫాలో రెండు లక్షల రైతుల రుణ మాఫీ చేశారని అన్నారు. రాష్ట్రంలోని రైతులకు రైతు భరోసాతో పెట్టుబడి సాయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్నారని అన్నారు. సన్న వడ్లకు బోనస్ ఇస్తున్న దేశంలోని ఏకైక రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు. మహిళలు, యువతకు ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందన్నారు.

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ప్రభుత్వానికి ధన్యవాదాలు**

**కట్కూరి సుజాత కొండపర్తి**

తమకు రేకుల ఇల్లు మాత్రమే ఉందని, వర్షం వస్తే అనేక ఇబ్బందులు పడతామని , ఇల్లు కట్టుకునే ఆర్థిక స్తోమత లేక ఇబ్బందులు పడుతున్న తమకు ఇందిరమ్మ ఇంటిని నిర్మించుకునే విధంగా మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం , ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు ధన్యవాదాలు.

**ఇల్లు వచ్చినందుకు సంతోషంగా ఉంది**

**విమల, వనమాల కనిపర్తి**

నిరుపేద కుటుంబం, మా బిడ్డలు చదువుకోవడానికి ఆర్థిక స్తోమత లేదు. నా బిడ్డ పరిస్థితి తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు నా బిడ్డ చదువుకు సహకారం అందిస్తున్నారు, ఇందిరమ్మ ఇల్లు వచ్చినందుకు సంతోషంగా ఉంది. ప్రభుత్వానికి రుణపడి ఉంటాను, ప్రభుత్వానికి ధన్యవాదాలు. సమావేశము అనంతరం మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, అధికారుల చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. అదేవిధంగా పలు గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు ఎమ్మెల్యే, కలెక్టర్ చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేశారు. రైతులకు నాణ్యమైన విత్తనాల ప్యాకెట్లను వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో విద్యాలత, గృహ నిర్మాణ శాఖ డి ఈ సిద్ధార్థ నాయక్, స్థానిక తహసిల్దార్ విక్రమ్ కుమార్, ఎంపీడీవో రఘుపతి రెడ్డి, ఇతర అధికారులు, వివిధ గ్రామాలకు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఇతర మతాలను గౌరవిస్తూ పండగలం జరుపుకుందాం

**సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా**




**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

మనమందరం ఇతర మతాలను గౌరవించుకుంటూ పండగలను జరుపుకుందామని సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా పిలుపునిచ్చారు. సెంట్రల్ జోన్ డిసిపి ఆధ్వర్యంలో వివిధ మతాలకు చెందిన మత పెద్దలతో మంగళవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ సోదర భావంతో పండుగల వేళ పరస్పరం సహకరించుకోవాలని అని తెలియజేశారు. ఈ సమావేశంలో ఏసీపీలు నందిరాం నాయక్, ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు.

# రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు పద్మారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి కిషన్ రెడ్డి

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

నాచారం డివిజన్ లో గత 15 రోజుల క్రితం చనిపోయిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు, సీనియర్ నాయకులు కి.శే. అంపాలా పద్మారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, వారు పద్మారెడ్డితో ఉన్న అనుబంధము గుర్తు చేసుకోవడం జరిగింది. అదే విదంగా పద్మారెడ్డి కాప్ర మున్సిపల్ అధ్యక్షులుగా ఉన్నప్పుడు చాలా గొప్పగా పనిచేయడం జరిగింది అని గుర్తు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కొమ్మగల్ల నవీన్ కుమార్, జిల్లా కిసాన్ మోర్చా జనరల్ సెక్రటరీ రాగిరి మోహన్ రెడ్డి, మాజీ అధ్యక్షులు మల్కా ప్రకాష్, రవికాంత్ నాయుడు, దయానంద్ గౌడ్, ఉదయ్ కిరణ్ రెడ్డి, భూపాతి యాదవ్, కిరణ్ కుమార్, వీరప్రతాప్ రెడ్డి, బాల కృష్ణ, ఆనంద కుమార్, వర లక్ష్మి, మహేష్, కృష్ణ గౌడ్, శేఖర్, శ్రీనివాస్ యాదవ్, వీరేశం మొదలుగు వారు పాల్గొన్నారు.



## కేయూ బోధనేతర నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘాల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ విశ్వవిద్యాలయ బోధనేతర, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘాల ఎన్నికల నోటిఫికేషన్ ను రిటర్నింగ్ ఆఫీసర్ ఆచార్య రాజేందర్ కట్ల మంగళవారం విడుదల చేసారు. ఓటింగ్ సీక్రెట్ బ్యాలెట్ రూపంలో ఉంటుంది అని, ఎన్నికలు ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్, జనరల్ సెక్రటరీ, 3 జాయింట్ సెక్రటరీ లు, ట్రెజరర్ పదవులకు ఉంటుంది అని, నామినేషన్ లు జూన్ 9, సాయంత్రం 5.00 గంటల లోపు సబ్మిట్ చేయాలి అని, అదే రోజు నామినేషన్ ల పరిశీలన తో పాటు అర్హత గల నామినేషన్ ల డిస్ ప్లే ఉంటుంది అని, 13 జూన్ సాయంత్రం 5.00 గంటల లోపు నామినేషన్ ల ఉపసంహరణ, అదే రోజు సాయంత్రం 6.00 గంటలకు పోటిదారుల లిస్ట్ డిసప్లే జరుగుతుంది అని, వోటింగ్ జూన్ 20 వ తేది (శుక్రవారం) ఉదయం 11.00 గంటల నుంచి 2.00 గంటల మధ్య ఉంటుంది అని, జూన్ 21 (శనివారం) ఉదయం 11.00 గంటలకు లెక్కింపు, పలితల వెల్లడి ఉంటుంది అని, ఎన్నికల కొరకు కొన్ని కేంద్రాలను ఎంపిక చేసినట్టు, ఎన్నిక అయిన అభ్యర్థులు 2 సంవత్సరాలు పాటు కొనసాగుతారు అని తెలియచేస్తూ అయన ఒక ప్రకటనలో తెలిపారు.

## రాజనీతి శాస్త్ర విభాగంలో పరిశోధన పద్ధతులపై అవగాహన తరగతులు

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ యూనివర్సిటీ రాజనీతి శాస్త్ర విభాగంలో ఈ నెల 4 నుండి 10 వరకు ఉదయం 9:30 నుండి 1:00 వరకు పరిశోధన పద్ధతులపై అవగాహన తరగతులు నిర్వహించబడును దీనికి సంబంధించిన బ్రోచర్ ను విభాగాధిపతి డాక్టర్ సంకినేని వెంకటయ్య, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ డాక్టర్ జి కృష్ణయ్య, అధ్యాపకులు డాక్టర్ వడ్లకొండ సత్యనారాయణ, డాక్టర్ వాడపల్లి నాగరాజులచే ఆవిష్కరించడం జరిగింది.
యూనివర్సిటీకి చెందిన సీనియర్ ప్రొఫెసర్ లతో ఈ క్లాసులో చెప్పించబడును ఆధునిక సమాజంలో వివిధ సామాజిక, రాజకీయ సమస్యల మీద అధ్యయనం చేసి వాటికి పరిష్కార మార్గాలను వెతకడం కోసం పరిశోధన అనేది కీలకంగా మారినందు వల్ల పరిశోధక విద్యార్థులు అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది రాజనీతి శాస్త్ర పరిశోధక విద్యార్థులతో పాటు సామాజిక శాస్త్రాలకు సంబంధించిన పరిశోధకులు హాజరుకావాలని అవగాహన పెంచుకోవాలని తెలియజేస్తున్నాం ఈ క్లాసులకు 90 శాతం అటెండెన్స్ ఉన్న వాళ్లకు సర్టిఫికెట్ కూడా ఇవ్వడం జరుగుతుంది. ఈ అవకాశాన్ని పరిశోదక విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరుచున్నాము. బుధవారం జరిగే మొదటి రోజు క్లాస్ లను కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొ వల్లూరి రామచంద్రం, సోషల్ సైన్స్ డీన్, యూనివర్సిటీ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ తాళ్లపల్లి మనోహర్ హాజరై ప్రారంభిస్తారు.




## భూసార పరీక్ష తరచుగా చేయించాలి

**డాక్టర్ ఇండోరియా**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



మాముసూర్ కృషి విజ్ఞాన కేంద్రం మరియు వరంగల్ జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న వికాసిత్ కృషీ సంకల్ప అభియాన్ మంగళ వారం నెక్కొండ మండలంలోనీ అలంకనిపేట, చంద్రుగొండ,సాయిరెడ్డి పల్లి, వెంకటాపూర్, బంజారపల్లి మరియు గోట్లకొండ గ్రామాలలో జరిగింది అని జిల్లా నోడల్ అధికారి డాక్టర్ రాజన్న తెలిపినారు. రైతులు తమ పొలంలోని మట్టిని రెండు నుంచి మూడు సంవత్సరాలకు ఒకసారి పరీక్ష చేసుకుంటే మంచిది అని హైదరాబాద్ లోని కేంద్రీయ మెట్ట పంటల పరిశోధన సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఇండోరియా తెలిపారు. నేలలు వాటిలోని సహజంగా ఉన్న పోషక పదార్థాలతో పాటు అదనంగా వేసిన సేంద్రియ, రసాయన ఎరువులను పోషకాలను మొక్కలకు అందజేసి పంట దిగుబడికి దోహద పడతాయి కాబట్టి నెలలో ఉన్న భూసారాన్ని తరచూ తెలుసుకోవడం ఎంతో అవసరం తద్వారా ఎరువుల వాడకంలో అనవసరపు ఖర్చులు చేయకుండా భూసారాన్ని కాపాడుకుంటూ అధిక మరియు సుస్థిర దిగుబడులు పొందవచ్చని తెలిపారు. జాతీయ వ్యవసాయ పరిశోధన మరియు యాజమాన్య సంస్థ ప్రధాన శాస్త్రవేత్తల డాక్టర్ తమ్మిరాజు మాట్లాడుతూ పశువులను రోగాల బారినుండి కాపాడుకోవాలి అంటే ముందస్తు టీకాలు వేయాలని రైతులకు సూచించారు. వర్షాకాలంలో పశువులకు గొంతువాపు, జబ్బవాపు మరియు గాలికుంటూ వ్యాధి సోకి అవకాశం ఉందని అందుకు రైతులు అప్రమత్తంగా ఉండాలి. ఈ కార్యక్రమంలో కృషీ విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ రాజు, స్థానిక వెటర్నరీ డాక్టర్ రామ్మోహన్, వ్యవసాయ విస్తరణ అధికారి రఘుపతి, రైతులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ఐనవోలు మండల కేంద్రానికి చెందిన బొల్లెపల్లి మంజుల అనే మహిళ లబ్ధిదారుకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా ఇంటి నిర్మాణ పనులను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. సదరు మహిళా లబ్ధిదారు కుటుంబ సభ్యులు, అధికారులు, స్థానికుల సమక్షంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఇంటి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటి నిర్మాణ పనులను వేగవంతంగా నెల రోజుల్లో పూర్తయ్యే విధంగా చూడాలని లబ్ధిదారు కుటుంబ సభ్యులకు సూచించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు సూచించిన విధంగా వివిధ దశలకు ఇంటి నిర్మాణ బిల్లులను చెల్లించడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు సంబంధించి ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాలకు సంబంధిత బిల్లు జమ అవుతాయని అన్నారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ శాఖ డీఈ సిద్ధార్థ నాయక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.


**రేషన్ దుకాణంలో బియ్యం పంపిణీని పరిశీలించిన జిల్లా కలెక్టర్..**

ఐనవోలులోని రెండో రేషన్ దుకాణం ద్వారా బియ్యం పంపిణీ జరుగుతున్న తీరును జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పరిశీలించారు. రేషన్ దుకాణానికి ఎన్ని క్వింటాల సన్న బియ్యం వచ్చిందని, ఇప్పటివరకు ఎంత పంపిణీ చేశారని సదరు డీలర్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రేషన్ దుకాణం పరిధిలో ఎన్ని కొత్త రేషన్ కార్డులు వచ్చాయని, ఆ కార్డుదారులకు బియ్యం పంపిణీ చేస్తున్నారా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. బయోమెట్రిక్ వేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకుని, స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు. రేషన్ దుకాణానికి వచ్చిన కార్డుదారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. బియ్యం రెగ్యులర్ గా తీసుకెళ్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. కార్డుదారుకు బియ్యం తూకం వేసి అందిస్తుండగా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం అందించాలన్నారు. ఇబ్బందులు లేకుండా బియ్యం పంపిణీ జరగాలని డీలర్ కు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల అధికారి కొమరయ్య, స్థానిక తహసీల్దార్ విక్రమ్ కుమార్, ఎంపీడీఓ రఘుపతి రెడ్డి, ఇతర అధికారులు,స్థానికులు పాల్గొన్నారు.





## వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇద్దరు ఎస్ఐల బదిలీ



ORDER

Sub : Warangal Police Commissionerate - Transfer and Postings of Sub-Inspectors of Police of Warangal Police Commissionerate - Orders - Issued- Reg.

Ref : PEB C.No.02/A1-PEB/2025, dt.28-04-2025 of Commissioner of Police, Warangal.

*****

In pursuance of the orders contained issued vide reference cited, the following Sub-Inspectors of Police of Warangal Police Commissionerate are transferred and posted to the places noted against each with immediate effect on administrative grounds.

| Sl. No. | Name of the Sub-Inspectors S/Smt./Sri | Present place of working | Now Posted to |
|---|---|---|---|
| 1 | M.Rajender | CCRB, Warangal | SHO, Rayaparthy PS, vice Sri K.Sravan Kumar, SI transferred out |
| 2 | K.Sravan Kumar | SHO, Rayaparthy PS | VR, Warangal |

The ACP, CCRB and CI of Police, Wardhannapet Circle are requested to take necessary action accordingly and relieve the above Sub-Inspectors immediately with instructions to report at their new places of posting and intimate the date of relief and joining reports to this Office.

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిసి ఆర్ బి విభాగంలో పని చేస్తున్న ఎస్. ఐ ఎస్. రాజేందర్ ను రాయపర్తి పోలీస్ స్టేషన్ కి బదిలీ కాగా, రాయపర్తి పోలీస్ స్టేషన్ లో ప్రస్తుతం పనిచేస్తున్న కె. శ్రవణ్ కుమార్ ను వి. ఆర్ కు బదిలీ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు.

## అన్ని మతాల మత పెద్దలతో కమిటీ సమావేశంలో డీసీపీ అంకిత్ కుమార్



**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

మాముసూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హెచ్ఆర్ఎస్ ఫంక్షన్ హాల్లో వరంగల్ ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ ఐపీఎస్ ఆధ్వర్యంలో సీపీ వరంగల్ సంప్రిత్ సింగ్ ఐపీఎస్ అదేశాలమేరకు ఈస్ట్ జోన్ లోని మామనూర్, పరకాల, నర్సంపేట సబ్ డివిజన్ పోలీస్ స్టేషన్స్ కు చెందిన అన్ని మతాల మత పెద్దలతో కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మత పెద్దలు, పోలీసు అధికారులు, గ్రామస్థాయి ప్రతినిధులు పాల్గొన్నారు. రాబోయే బక్రీద్ పండుగను శాంతియుతంగా, మతసామరస్యంగా జరుపుకోవాలని డీసీపీ సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలు పోలీసులతో కలిసి పూర్తిగా సహకరించాలని సూచించారు. అంతేగాక, ప్రెవేన్షన్ అఫ్ క్రల్టీ టూ అనిమల్స్ యాక్ట్ - 1960, తెలంగాణ స్టేట్ ప్రోహిబిషన్ అఫ్ కౌ స్లాటర్ అండ్ అనిమల్ ప్రెజర్వేషన్ యాక్ట్ - 1978 ప్రకారం ఉన్న నిబంధనలను ఖచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని గుర్తుచేశారు. ఎవరి వద్దైనా అనుమానాస్పద కార్యకలాపాలు గమనించినా, వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రార్థనాలయాలు ( గుడులు, మసీదులు, చర్చిలు ) అన్ని చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, అలాగే గ్రామాల్లో ఇటీవల దొంగతనాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి గ్రామస్థాయి ప్రజలు తమ స్థాయిలో భద్రత చర్యలలో భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వీటితో పాటు, గ్రామ ప్రజలు తమ ఇళ్లలో లేనప్పుడు లేదా బంధువుల ఇళ్లకు వెళ్లిన సందర్భాల్లో పక్కింటి వారికి మరియు స్థానిక పోలీసులకు సమాచారం అందించాల్సిందిగా కోరారు. ఈ సమావేశంలో మామునూర్, పరకాల, నర్సంపేట సబ్‌డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులు పాల్గొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో శాంతి, భద్రత పరిరక్షణ దిశగా ఈ సమావేశం విజయవంతంగా నిర్వహించబడిందన్నారు.

## 24 గంటలు అందుబాటులో మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్

**హైదరాబాద్,జూన 3(జై భీమ్ న్యూస్):**

అనుకున్న సమయానికంటే మందే నైరుతి రుతు పవనాలు తెలంగాణ రాష్ట్రంలోకి ప్రవేశించాయి. ఈ నేపథ్యంలో భారీ వర్షాలు కురవనున్నాయంటూ ఇప్పటికే వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో వర్షాకాల సన్నద్ధతపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. మంగళవారం హైదరాబాద్‌లో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్ 24 గంటలు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే గుర్తించిన 141 వాటర్ లాగింగ్ పాయింట్స్‌లో వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ పనుల్లో పురోగతిపై ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆరా తీశారు. హార్వెస్టింగ్ వెల్స్‌లోకి చేరే వర్షపు నీటిని ఆటోమేటిక్ పంపుల ద్వారా బయటకు పంపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వాతావరణ శాఖ సూచనలకు అనుగుణంగా ముందస్తు చర్యలు చేపట్టాలంటూ ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. వర్షాలు, వరదలకు సంబంధించి కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి మానిటరింగ్ చేసేందుకు ఒక వ్యవస్థను ఏర్పాటు- చేసుకోవాలని అధికారులకు సూచించారు. వర్షాలు పడినప్పుడు హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్, ఇతర సమస్యలు తలెత్తకుండా పోలీస్, ట్రాఫిక్, హైడ్రా, జీహెచ్ఎంసీ విభాగాలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ నాలుగు విభాగాల అధికారులు సమన్వయంతో పని చేసి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అసంపూర్తిగా ఉన్న నాలాల పూడికతీత పనులు వీలైనంతగా త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆయన కోరారు.

## బనకచర్ల ప్రాజెక్ట్ మాకు సమ్మతంకాదు

**దీనిపై ఇప్పటికే కేంద్రానికి ఫిర్యాదు చేశాం**
**తెలంగాణ ప్రయోజనాలకు ఇది వ్యతిరేకం**
**నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**హైదరాబాద్,జూన్ 3(జై భీమ్ న్యూస్):**

గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్ట్‌ను వ్యతిరేకిస్తున్నామని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. అందులోభాగంగా ఈ ప్రాజెక్ట్‌ను అడ్డుకునేందుకు తాము ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. దీనిని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని అన్నారు. తెలంగాణ ప్రయోజనాలకు ఇది భంగం కలిగిస్తుందన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ అంశాన్ని ఇప్పటికే కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ దృష్టికి తీసుకు వెళ్లి.. మాట్లాడామన్నారు. ఈ ప్రాజెక్ట్ నిర్మించ కుండా అడ్డుకోవాలని ఆయన్ని కోరామని చెప్పారు. అలాగే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అభ్యంతరాలపై ఇప్పటికే కేంద్రానికి తెలియజేశామన్నారు. ఆ క్రమంలో గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు, కేంద్ర జల్‌శక్తి మంత్రికి లేఖలు రాసినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అడ్డుకోవడానికి ఇంకా ఎలాంటి ప్రయత్నాలు చేయాలో అవన్నీ చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గోదావరి నదికి వరద పోటెత్తే క్రమంలో నీరు సముద్రం పాలవుతుంది. ఈ నేపథ్యంలో ఆ నీటిని ప్రజా ప్రయోజనాల కోసం మళ్లించాలని ఏపీలోని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. అందులోభాగంగా బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణం ద్వారా ఆ వరద నీటిని రాయలసీమతోపాటు ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు మళ్లించాలని భావించింది. తద్వారా తాగు, సాగు నీటి అవసరాలు తీర్చవచ్చని చెప్పింది. ఆ క్రమంలో ఈ ప్రాజెక్ట్ నిర్మాణంపై కేంద్రంతో ఇప్పటికే సీఎం చంద్రబాబు నాయుడు చర్చించారు. అలాగే ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల కలిగే లాభాలను సైతం కేంద్రానికి లేఖ ద్వారా సీఎం చంద్రబాబు వివరించారు. ఈ నేపథ్యంలో జూన్ 2వ తేదీన న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శితోపాటు- ఆ శాఖ ఉన్నతాధికారులతో ఏపీ జలవనరులు శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్, ఏపీ ప్రభుత్వ నీటి సలహాదారు వెంకటేశ్వరరావు సమావేశమయ్యారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణం గురించి కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శికి ఏపీ అధికారులు సోదాహరణగా వివరించారు. ఈ సందర్భంగా ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల తెలంగాణకు ఏమైనా నష్టం జరిగే అవకాశముందా అనే విషయాన్ని కేంద్ర ఆర్థిక శాఖ అధికారులు.. ఏపీ అధికారులను ప్రశ్నించగా.. వాటికి సైతం రాష్ట్ర అధికారులు స్పష్టమైన వివరణ ఇచ్చినట్లు- తెలుస్తుంది. ఈ బనకచర్ల ప్రాజెక్ట్‌ను ఏపీ ప్రభుత్వం రూ. 81 వేల కోట్లతో నిర్మించ తలపెట్టిన సంగతి తెలిసిందే. మరోవైపు బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణంపై ఇప్పటికే బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కె. కవిత అభ్యంతరం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్ట్‌ను ఏపీ నిర్మిస్తుందని ఆమె ఇటీవల మీడియాలో మాట్లాడుతూ గుర్తు చేశారు. ఈ అంశంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పందించడం లేదన్నారు.

## వరంల్‌లో కరోనా కలకలం

**వరంగల్,జూన్ 3(జై భీమ్ న్యూస్):**

వరంగల్ జిల్లాలో కరోనా కలకలం సృష్టిస్తోంది. వరంగల్‌లో ఓ ప్రైవేటు- ఆస్పత్రిలో ఆరుగురుకి కరోనా పాజిటివ్ వచ్చినట్లు- తెలుస్తోంది. తీవ్రమైన దగ్గు, జ్వరం, జలుబు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలుగడంతో కరోనా నిర్ధారణ పరీక్ష చేయగా పాజిటివ్ వచ్చినట్లు- తెలుస్తోంది. దీంతో వరంగల్ ప్రజలు తప్పనిసరిగా మాస్కులు ధరించాలని నెటిజన్లు కోరుతున్నారు. వరంగల్‌ను కం-టైన్‌మెంట్ జోన్ ప్రకటిస్తే బాగుంటుందని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది.

## ప్రజలంటే జగన్‌కు అసహ్యం

**ఆయన తీరే ఇందుకు నిదర్శనం**
**బ్లేడ్ బ్యాచ్‌లకు జగన్‌ను గౌరవ అధ్యక్షుడు**
**టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు**

**అమరావతి,జూన్ 3(జై భీమ్ న్యూస్):**

గంజాయి వ్యాపారులు, డ్రగ్ డీలర్లు, బ్లేడ్ బ్యాచ్‌లకు జగన్‌ను గౌరవ అధ్యక్షుడిగా నియమిస్తే బాగుంటుందేమో అని పొలిట్ బ్యూరో సభ్యులు, ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు ఎద్దేవా చేశారు. గంజాయి అమ్మడం, ఆడపిల్లలను వేధించడం నేరం కాదన్నట్లుగా జగన్ మాటలు ఉన్నాయన్నారు. తాజాగా జగన్ వ్యాఖ్యలపై స్పందించారు. గతంలో మతాల మధ్య విభేదాలు రెచ్చగొట్టారన్నారు. ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వని ప్రజలంటే జగన్ కి కోపం రోజురోజుకూ పెరిగిపోతోందని ఆరోపించారు. ప్రజల పట్ల జగన్మోహన్ రెడ్డికి విపరీతమైన అసహ్యం కలుగుతోందని విమర్శించారు. ఐదేళ్లు ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నేతగా ఉన్న వ్యక్తి రౌడీ షీటర్లు, చైన్ స్నాచర్లు, బ్లేడ్ బ్యాచ్‌లు, గంజాయి వ్యాపారులకు మద్దతు ఇవ్వడం ఏమిటి? సభ్య సమాజం ఏమనుకుంటుందనే కనీస ఆలోచన జగన్‌కు లేదని మండిపడ్డారు. సమాజానికి ఎలాంటి సందేశం ఇవ్వాలనుకుంటున్నాడని ప్రశ్నించారు. జగన్‌కు రాజకీయ భవిష్యత్తు లేదని.. ప్రజాసేవకు పనికిరాడని ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు విమర్శించారు.రాష్ట్రంలో వేల కోట్ల రూపాయల మద్యం కుంభకోణం జరిగింది. జగన్ సహచరులు, అనుచరులు, బంధువులు, మిత్రులు రాష్ట్రాన్ని దోచేశారు. కొందరు జైళ్లకు వెళ్తున్నారు. ఈ నేరాలకు సంబంధించిన ఆధారాలు అన్ని తాడేపల్లి ప్యాలెస్ వైపు చూపిస్తున్నాయి. తన పాలనలో జరిగిన నేరాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు జగన్ చౌకబారు ఎత్తుగడలు వేస్తున్నారు. పోలీసులపై హత్యాయత్నం చేస్తే వారిని సమర్థించారు. తెనాలిలో పోలీసులు వల్ల పెద్ద నేరం జరిగినట్లు- మాట్లాడి, రౌడీలను పొగడడం జగన్‌కు సంస్కారం లేని తనాన్ని చూపిస్తుంది. గంజాయి విక్రయం, ఆడపిల్లల వేధింపు నేరాలు కాదన్నట్లు- ఆయన వ్యాఖ్యలు ఉన్నాయి. చీరాలలో కిరణ్ కుమార్ అనే వ్యక్తిని మాస్క్ పెట్టుకోలేదని కొట్టి చంపారు. డాక్టర్ సుధాకర్‌ను మాస్క్ అడిగినందుకు నడిరోడ్డుపై దాడి చేసి చంపారు. గురజాలకు చెందిన దోమతోటి విక్రమ్‌ను హైదరాబాద్ నుంచి పిలిపించి వైసీపీ గూండాలు హత్య చేశారు. డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజుని పోలీసులు కిరాతకంగా వేధించారు. ఇసుక దందా గురించి ప్రశ్నించిన వరప్రసాద్‌ను పోలీస్ స్టేషన్‌లో శిరోముండనం చేసి అవమానించారు. ఎమ్మెల్సీ అనంతబాబు తన డ్రైవర్ సుబ్రమణ్యంను హత్య చేసి, శవాన్ని డోర్ డెలివరీ చేశారు, కేసు పట్టించుకోలేదు. ప్రజలకు శాంతి భద్రతలు కల్పించడం, ఆడపిల్లల రక్షణ, గంజాయి నిర్మూలన కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. అయితే, జగన్ ఈ ప్రయత్నాలను అడ్డుకుంటు-న్నారు. గతంలో మతాల మధ్య, ఇప్పుడు కులాల మధ్య విభేదాలు రెచ్చగొడుతున్నారు. విజయసాయి రెడ్డి వంటి పాత ముద్దాయిలు పక్కకు వెళ్లిపోయారు, కొత్త వారిని చేర్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. అందుకే కుట్రలు, కుయుక్తులతో ప్రజలను మభ్యపెడుతున్నారని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు.

# రాష్ట్రంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం





**కూటమి ప్రభుత్వాన్ని త్వరగా సాగనంపాలి**
**నడిరోడ్డులో యువకులపై థర్డ్ డిగ్రీ ప్రయోగం**
**చంద్రబాబు రాకతో సంక్షేమం ఆగిపోయింది**
**రెడ్‌బుక్ రాజ్యాంగంతో రాష్ట్రం అదుపు తప్పింది**
**రాష్ట్రవ్యాప్తంగా వెన్నుపోటు దినోత్సవంలో నిరసించండి**
**తెనాలి పర్యటనలో వైసిపి అధినేత జగన్ విమర్శలు**

**గుంటూరు,జూన్ 3(జై భీమ్ న్యూస్):**


కూటమి పాలనలో రాష్ట్రంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయని.. లా అండ్ ఆర్డర్ అదుపు తప్పిందని.. ఇలాంటి ప్రభుత్వం కొనసాగడం ఎంతమాత్రం మంచిది కాదని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం తెనాలిలో పర్యటించిన ఆయన.. నడిరోడ్డులో యువకులపై పోలీసుల థర్డ్ డిగ్రీ దాష్టికాన్ని ఖండిస్తూ మీడియాతో మాట్లాడారు. మా హయాంలో ప్రతీ వర్గానికి సంక్షేమం అందింది. కానీ, చంద్రబాబు ప్రభుత్వంలో ప్రతి వ్యవస్థ నీరుగారింది. ఫీజురీయింబర్స్‌మెంట్ కింద 3,600 కోట్ల రూపాయిలు బకాయిలు పేరుకుపోయాయి. విద్యారంగం పూర్తిగా నాశనమైంది. వైద్యరంగం దివాళా తీసింది. రైతు భరోసా లేదు. ఉచిత పంటల బీమా, ఈ-క్రాప్ లేదు. ఇలాంటి ప్రభుత్వం కొనసాగడం ఏమాత్రం మంచిది కాదు. ఎంత త్వరగా సాగనంపితే ప్రజలకు అంత మేలు. రేపు రాష్ట్రవ్యాప్తంగా వెన్నుపోటు దినం నిర్వహిస్తున్నాం. ప్రతీ ఒక్కరూ ఈ నిరసనల్లో పాల్గొనాలి అని జగన్ పిలుపు ఇచ్చారు. రెడ్‌బుక్ రాజ్యాంగంతో రాష్ట్రం అదుపు తప్పిందని.. పోలీస్ వ్యవస్థ దిగజారిపోయిందని జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. పోలీసుల చేతిలో హింసకు గురైన యువకుల కుటుంబాలను పరామర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగంతో చంద్రబాబు పోలీస్ వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నారు. ప్రశ్నించే గొంతులను అణగ దొక్కుతున్నారు. మాజీ మంత్రులు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై కేసులు పెడుతున్నారు. రెడ్‌బుక్‌తో వేధించి హింసిస్తున్నారు. పోలీస్ వ్యవస్థ వికృత రూపానికి తెనాలి ఘటనే సాక్ష్యం అన్నారు. తెనాలి పోలీసుల చేతిలో దళితులు, మైనారిటీల ముగ్గురు పిల్లలు దెబ్బలు తిన్నారు. రాకేష్ హైదరాబాద్‌లో జొమాటోలో డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. ఆ యువకుడు తెనాలిలోనే ఉండడం లేదు. పాత కేసులో వాయిదా కోసం తెనాలికి వచ్చాడు. రాకేష్‌ను చూడడానికి అతని స్నేహితులు వచ్చారు. వాళ్లు కూడా మంగళగిరి నుంచి వచ్చారు. జాన్ విక్టర్ జూనియర్ అడ్వకేట్. బార్ కౌన్సిల్‌లో సభ్యత్వం కూడా ఉంది. ఐతా నగర్‌లో సివిల్ డ్రెస్‌లో ఉన్న కానిస్టేబుల్ ఎవరితో గోవడ పడుతుంటే ఈ యువకులు అడ్డుకున్నారు. గొడవ పడుతున్న కానిస్టేబుల్‌ను వీళ్లు ప్రశ్నించారు. కేవలం కానిస్టేబుల్‌ను ప్రశ్నించడం వీళ్లు చేసిన తప్పా?. ఏప్రిల్ 24న కానిస్టేబుల్‌ను యువకులు ప్రశ్నించారు. 25న పోలీసులు మంగళగిరి వెళ్లి జాన్ విక్టర్, కరీముల్లాను కొట్టుకుంటూ తీసుకొచ్చారు. తెనాలి పీఎస్‌లో కూడా పడేసి కొట్టారు. ఏప్రిల్ 26న ఐతానగర్‌లో నడిరోడ్డు మీద పడేసి ముగ్గురిని చితకబాదారు. కొట్టొద్దని వేడుకున్నా పోలీసులు వదల్లేదు. యువకుల పరువు ప్రతిష్టలతో ఆడుకుంటూ పడేసికొట్టారు. విక్టర్ జేబులో కత్తి పోలీసులే పెట్టారు. ఈ వ్యవహారంలో తెనాలి టూటౌన్ సీఐ, మరో పీఎస్ సీఐ కూడా ఉన్నారు. ఇద్దరూ వీఆర్వో సమక్షంలో పంచనామా రాసుకున్నారు. అరెస్ట్ చేసిన వాళ్లను సకాలంలో కోర్టు ముందు ప్రవేశపెట్టలేదు. ఇది చట్టాన్ని ఉల్లంఘించడం కాదా అని వైఎస్ జగన్ ప్రశ్నించారు. ఈ ఘటన జరిగిన తర్వాతే ముగ్గురి మీద రౌడీషీట్ తెరిచారు. పోలీసులు ఎంత దుర్మార్గంగా వ్యవహరించారనేది అర్థమవుతోంది. పోలీసులే తీర్పులు ఇస్తున్నారు. జరుగుతున్నది అన్యాయం అని తెలిసి కూడా.. ఎల్లో మీడియా బ్యాచ్ దారుణంగా కథనాలు ఇచ్చింది. గంజాయి బ్యాచ్, రౌడీ షీటర్లంటూ పరువు తీస్తూ కథనాలు ఇచ్చాయి. కేసులు ఎవరి మీదా అయినా ఉండొచ్చు. ఆ వ్యహారాన్ని కోర్టులు చూసుకుంటాయి. చంద్రబాబుపై 24 కేసులున్నాయని నడిరోడ్డు మీదకు తీసుకొచ్చి తన్నడం ధర్మమేనా?. పోలీసులే చట్టాన్ని ఉల్లంఘిస్తారా?. ఇలా చేసే నైతికత పోలీసులకు ఉందా? ఇది ధర్మమేనా?. పరువు, ప్రతిష్టలు తీసే హక్కు పోసులకు ఉందా?. నడిరోడ్డుపై కొట్టే హక్కు పోలీసులకు ఎవరిచ్చారు? పోయిన ఆ కుటుంబాల పరువును ఎవరు తీసుకొస్తారని జగన్ ప్రశ్నించారు. జగన్ వెంట అంబటి రాంబాబు తదితరులు ఉన్నారు.

## యువజంట హనీమూన్ విషాదం

**వధువు ఆచూకీ మిస్టరీ..వరుడి మృతదేహం లభ్యం**
**ఘటనపై సిబిఐ విచారణకు డిమాండ్**

**న్యూఢిల్లీ,జూన 3(జై భీమ్ న్యూస్):**

గత నెల 20న హనీమూన్ కోసం మేఘాలయ వెళ్లిన ఓ జంట అదృశ్యమైన ఘటనలో విషాదం నెలకొంది. జంటలో కొత్త పెళ్లి కొడుకు మృతదేహం కుళ్లిన స్థితిలో కనుగొన్నారు. అతడి చేతిపై ఉన్న టాటూతో గుర్తించారు. ఈ ఘటనపై సిబిఐ విచారణకు క టుఉంబ సభ్యులు డిమాండ్ చేశారు. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు చెందిన ఈ కొత్త జంట అదృశ్యమైన 11 రోజుల తర్వాత భర్త రాజా రఘువంశీ(29) మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. అతడి భార్య సోనమ్ ఆచూకీ కోసం గాలిస్తున్నారు. మే 23న సోహ్రా చిరపుంజిలోని ఈస్ట్ కాశీ హిల్స్ జిల్లాలో ఈ జంట అదృశ్యమైన ఘటన కలకలం రేపిన విషయం తెలిసిందే. నోంగ్రియాట్ గ్రామంలోని ఓ అతిథిగృహం నుంచి బయటకు వెళ్లిన కొద్ది గంటల్లోనే వీరు అదృశ్యమైనట్లు అధికారులు తెలిపారు. అయితే, సోహ్రాలోని ఓ జలపాతం సమీపంలో లోతైన లోయలో సోమవారం రఘువంశీ మృతదేహాన్ని గుర్తించినట్లు వెల్లడించారు. నోంగ్రియాట్ గ్రామం నుంచి 20కి.మీల దూరంలో అతడి మృతదేహాన్ని గుర్తించి హత్య కేసుగా కేసు నమోదు చేసినట్లు- పోలీసులు తెలిపారు. దీనిపై ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశారు. ట్రాన్స్‌పోర్టు వ్యాపారి రాజా రఘువంశీ మృతిపై అతడి సోదరుడు సచిన్ రఘువంశీ ఇండౌర్‌లో స్పందించాడు. నా సోదరుడి హత్య కేసు మిస్టరీని ఛేదించేందుకు సీబీఐతో దర్యాప్తు చేయించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. నా సోదరుడిని కోల్పోయా.. కానీ, నా మరదలు సోనమ్‌ని పోగొట్టుకొనేందుకు సిద్ధంగా లేము. ఆమె ఎక్కడ ఉందో ప్రభుత్వం గుర్తించాలి. సెర్చ్ ఆపరేషన్‌లో సైన్యం సహాయం తీసుకోవాలని నేను మొదటి నుంచీ డిమాండ్ చేస్తున్నా. నా సోదరుడి మృతదేహం కుళ్లిన స్థితిలో ఉండటంతో గుర్తించడం కష్టమైంది. కానీ, అతడి పేరును 'రాజా' అని చేతిపై టాటూ వేయించుకున్నాడు. మేఘాలయలో భారీ వర్షాలు కురుస్తుండటంతో నా వాటర్ ప్రూఫ్ స్మార్ట్‌వాచ్ పెట్టుకొని వెళ్లాడు. ఆ వాచ్ చేతికి ఉండటంతో అతడేనని గుర్తించడం సులువైందని చెప్పుకొచ్చాడు. నా సోదరుడి హత్య, అతడి భార్య అదృశ్యం కేసులో మేఘాలయలోని స్థానిక హోటల్- రెస్టరంట్ సిబ్బంది, గైడ్‌లు, ద్విచక్రవాహనాలు అద్దెకు ఇచ్చే వ్యక్తులపై అనుమానం ఉంది. వారిని పోలీసులు గట్టిగా విచారించాలని కోరారు. రాజా రఘువంశీ కుటుంబం మధ్యప్రదేశ్‌లోని ఇండౌర్‌లో ట్రాన్స్‌పోర్టు వ్యాపారం చేస్తోంది. మే 11న అతడికి సోనమ్‌తో వివాహం జరగ్గా.. 20న హనీమూన్ కోసం ఈ నవ దంపతులు మేఘాలయకు వెళ్లారు. అయితే, ఈ జంట మే 22న ఓ ద్విచక్రవాహనాన్ని అద్దెకు తీసుకొని మౌలాకియాత్ అనే గ్రామానికి చేరుకున్నట్లు- మేఘాలయ అధికారులు తెలిపారు. ద్విచక్రవాహనాన్ని అక్కడ పార్క్ చేసి అక్కడే ఉన్న ప్రసిద్ధిగాంచిన 'లివింగ్ రూట్ వంతెన'ను చూసేందుకు వెళ్లారని తెలిపారు. రాత్రి అక్కడ బస చేసి.. మర్నాడు ఉదయం బయటకు వెళ్లారని వివరించారు. ఈ జంట ప్రయాణించిన ద్విచక్రవాహనాన్ని మే 24న షిల్లాంగ్ - సోహ్రా రోడ్డులో ఓ కేఫ్ వద్ద గుర్తించినట్లు- పోలీసులు వెల్లడించారు. అనంతరం గ్రామస్థుల సహకారంతో గాలింపు చర్యలు కొనసాగించినట్లు చెప్పారు.



## సోషల్ మీడియా ప్రొఫైల్ ఉండాల్సిందే

**లాక్ చేసినా అనుమానాస్పద కేసుగా పరిశీలన**
**వీసా నిబంధనల్లో పేర్కొన్న అమెరికా**

**వాషింగ్టన్,జూన 3(జై భీమ్ న్యూస్):**

హార్వర్డ్ యూనివర్సిటీలో అడ్మిషన్ కోసం దరఖాస్తు చేసుకునే విదేశీయుల సోషల్ మీడియా ప్రొఫైల్స్‌ను కూడా క్షుణ్ణంగా పరిశీలిస్తామని అమెరికా విదేశాంగ శాఖ మంత్రి మార్కో రూబియో ఇటీవల తెలిపారు. ఈ మేరకు మార్గదర్శకాలను వివిధ దేశాల్లోని అమెరికా ఎంబసీలకు పంపించారు. సోషల్ మీడియాలో లేని వారు, తమ అకౌంట్‌లను బయటి వారు చూడకుండా ఆంక్షలు పెట్టేవారి వీసా దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. అంటే, సోషల్ మీడియాలో లేని దరఖాస్తుదారులను కాన్సులార్ అధికారులు అనుమానాస్పదులుగా, తప్పించుకుని తిరిగే వారిగా భావించే ప్రమాదం ఉందని పరిశీలకులు అంటున్నారు. విద్యార్థులు, అధ్యాపకులు, ఉద్యోగులు, కాంట్రాక్టర్‌లు, గెస్ట్ స్పీకర్లు, టూరిస్టులు.. ఇలా హార్వర్డ్‌ను సందర్శించాలనుకునే వారందరికీ తాజా నిబంధన వర్తిస్తుందని మంత్రి రూబియో తెలిపారు. విదేశీయుల విషయంలో అమెరికా నిబంధనలు మరింత కఠినం చేయనుందనే దానికి సంకేతంగా తాజాగా రూల్స్‌ను భావించాలని పరిశీలకులు చెబుతున్నారు. వీసా ఇంటర్వ్యూలకు సంబంధించి భద్రతా ప్రమాణాల పునఃపరిశీలన కోసం ఉద్దేశించిన పైలట్ ప్రోగ్రామ్‌లో భాగంగా ఈ నిబంధనలను అమెరికా రూపొందించింది. ఈ నిబంధనలపై న్యాయ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొత్త విధానంతో ఎవరికీ ప్రయోజనం ఉండదని చెబుతున్నారు. ప్రభుత్వ వ్యతిరేక కం-టె-ంట్ పోస్టు చేయడంతో పాటు- ఆన్‌లైన్‌లో యాక్టివ్‌గా లేకపోయినా అభ్యర్థులు మూల్యం చెల్లించుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు. వ్యక్తిగత గోప్యత, భావప్రకటనా స్వేచ్ఛ హద్దులను అతిక్రమించేలా తాజా నిబంధనలు ఉన్నాయని విమర్శిస్తున్నారు.

## వైసీపీ నేతలకు తొలి వర్ధంతి శుభాకాంక్షలు

**మంత్రి వాసంశెట్టి సుభాష్ ఎద్దేవా**

**అమరావతి,జూన 3(జై భీమ్ న్యూస్):**

వైసీపీ నేతలకు వైసీపీ పార్టీ మొదటి వర్ధంతి శుభాకాంక్షలు అంటూ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఎద్దేవా చేశారు. జగన్ వ్యాఖ్యలపై మంత్రి స్పందించారు. జగన్ బ్రతుకే వెన్నుపోటుతో ప్రారంభించారన్నారు. కొండా సురేఖను జగన్ పట్టించుకోలేదని.. వెన్నుపోటు-దారుడుగా ప్రత్యేక స్థానం జగన్ కే సొంతం అని విమర్శించారు.. చెల్లిని, తల్లిని అధికారంలోకి రాగానే బయటకు గెంటేయడం వెన్నుపోటు కాదా? అని ప్రశ్నించారు. బుడమేరు ఏంటనేది కూడా తెలీకుండా అపహాస్యం పాలయ్యారని.. వైసీపీ బ్యానర్ వివాదం పై రామచంద్రాపురంలో కం÷-లపైంట్ ఇచ్చామన్నారు. సెక్షన్ 505, 504 ల గురించి తెలీదా... బ్యానర్ వెంటనే తీయకపోతే.. శిక్షకు గురౌతారని చెప్పారు.. ఎస్సీ, ఎస్టీ పథకాలు తీసేసి బడుగు బలహీన వర్గాల వెన్నుపోటు-దారుడు జగన్ కాదా కల్తీ మద్యాన్ని అందించి ప్రజల ప్రాణాలతో ఆడుకోవడం నిజం కాదా అని విమర్శించారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందని.. శవ రాజకీయాలు, డైవర్షన్ పాలిటిక్స్ వైసీపీ కి వెన్నతో పెట్టిన విద్య అంటూ మంత్రి వాసం శెట్టి సుభాష్ ఆరోపించారు. లోకేష్ తో పది నిమిషాలు జగన్ డిబేట్ లో కూర్చోగలరా? డిబేట్ లో జగన్ కు ఉన్న నాలెడ్జ్ ఎంతో తేలిపోతుందన్నారు. విజయసాయి రెడ్డి వైసీపీ నుంచి వచ్చి అప్రూవర్ గా మారరని.. వైసీపీ ఇంఛార్జ్ లు, కార్యకర్తలకు అనవసరపు బ్యానర్లు పెట్టి శిక్షల పాలవ్వద్దని విన్నవించారు. భిక్షగాడి అవతారం ఎత్తి బాబ్బాబు అని అడుక్కుంటు-న్నారని.. జగన్ మానసిక స్థితి బాగోలేదన్నారు.. తుని రైలు ఘటనపై గత ప్రభుత్వ హయాంలో కులాల మధ్య కుంపటి పెట్టారని ఆరోపించారు.

# నేడు ఎపి కేబినేట్ భేటీ

**అమరావతి నిర్మాణంపై ప్రధానంగా చర్చ**

**మరో 40 వేల ఎకరాల భూ సేకరణపైనా దృష్టి**

**అమరావతి,జూన్ 3(జై భీమ్ న్యూస్):**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కేబినెట్ భేటీ కానుంది. బుధవారం ఉదయం 11. 00 గంటలకు వెలగపూడిలోని సచివాలయంలో ఈ సమావేశం జరగనుంది. ఈ భేటీలో రాజధాని అమరావతి నిర్మాణంపై చర్చించనున్నారు. అలాగే అమరావతిలో నిర్మించే జీఏడీ టవర్ టెండర్లకు కేబినెట్ అమోదం తెలపనుంది. ఇక హెచ్‌వోడీ నాలుగు టవర్ల టెండర్లకు సైతం కేబినెట్ అమోదించనుందని తెలుస్తుంది. మరోవైపు రాజధాని అమరావతి ప్రాంతంలో రెండో దశలో 44 వేల ఎకరాల భూమి సేకరించే అంశాన్ని సైతం ఈ సమావేశంలో చర్చించి.. ఆమోదించే అవకాశమున్నట్లు సమాచారం. అలాగే అమరావతిలో 5 వేల ఎకరాల్లో అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణానికి కేబినెట్ అమోదం తెలపనుంది. 2,500 ఎకరాల్లో అంతర్జాతీయ స్పోర్ట్స్ కాంపెక్స్, మరో 2,500 ఎకరాల్లో స్మార్ట్ ఇండస్ట్రీ హబ్ నిర్మాణం చేపట్టనున్నట్లు- తెలుస్తోంది. వివిధ సంస్థలకు భూ కేటాయింపులకు సంబంధించి అమోదం తెలపనుంది. ఇక తల్లికి వందనంపై కేబినెట్‌లో చర్చించే అవకాశం ఉంది. అదే విధంగా కూటమి సర్కార్ ఏడాది పాలనపై ప్రత్యేక చర్చ జరగనుంది. జూన్ 21వ తేదీన వైజాగ్‌లో జరిగే అంతర్జాతీయ యోగా డేపై చర్చించనున్నారు. జూన్ 5వ తేదీన జరిగే ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమంపై చర్చించనున్నారు. ఇంకోవైపు 48వ సీఆర్డీఏ సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో రాజధాని అమరావతికి సంబంధించిన పలు కీలక నిర్ణయాలు తీసుకున్న సంగతి తెలిసిందే. అదీకాక రాజధాని అమరావతికి మరికొన్ని వేల ఎకరాల భూమి అవసరమవుతుందని ప్రభుత్వం భావిస్తుంది. ఆ క్రమంలో ఆ సేకరణకు సంబంధించిన అంశాలు ఈ కేబినెట్ భేటీ-లో ఒక కొలిక్కి వచ్చే అవకాశముందని తెలుస్తోంది.

# కాకాణి పోలీస్ కస్టడీపై ముగిసిన వాదనలు

**5న తీర్పు వెలువరించనున్న కోర్టు**

**నెల్లూరు,జూన్ 3(జై భీమ్ న్యూస్):**

క్వార్జ్ కుంభకోణం కేసులో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పోలీస్ కస్టడీ పిటిషన్‌పై ఇరుపక్షాల వాదనలు ముగిశాయి. కస్టడీ పిటిషన్, అలాగే బెయిల్ పిటిషన్‌పై ఈనెల 5న గురువారం న్యాయస్థానం తీర్పు వెలువరించనుంది. కాకాణిని కస్టడీలోకి తీసుకుంటే కేసులో పూర్తి వివరాలు తెలుస్తాయని డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాస్ తెలిపారు. కేసులో ముద్దాయిలు ఇచ్చిన సమాచారం మేరకు కాకాణిని కస్టడీకి తీసుకుంటే లోతైన సమాచారం సేకరించవచ్చన్నారు. కోర్టులో ఇరుపక్షాల వాదనలు న్యాయమూర్తి విన్నారని... పోలీస్ కస్టడీకి ఇస్తారన్న నమ్మకం ఉందని డీఎస్పీ శ్రీనివాస్ చెప్పారు. క్వార్ట్జ్ స్కాంలో 14 రోజుల పాటు- రిమాండ్ విధించడంతో కాకాణి నెల్లూరు సెంట్రల్ జైలులో ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆయన తరపు న్యాయవాదులు బెయిల్ కావాలంటూ ఈరోజు ఐదో అదనపు జిల్లా మెజిస్ట్రేట్ కోర్టులో బెయిల్ పిటిషన్ వేశారు. ఈ కేసును న్యాయస్థానం ఈనెల 5కు వాయిదా వేసింది. అలాగే కాకాణిని కస్టడీలోకి తీసుకుని విచారించాల్సి అవసరం ఉందని, ఈ కేసులో ఇప్పటికే చాలా మంది నిందితులు, సాక్షుల వద్ద నుంచి సమాచారాన్ని సేకరించామని, వీటిన్నింటిపై కాకాణిని విచారించాల్సి ఉందంటూ కస్టడీ కోరారు పోలీసులు. ఆ కస్టడీ పిటిషన్‌పై దాదాపు మూడు గంటల పాటు- ప్రభుత్వ న్యాయవాదులు, కాకాణి తరఫు న్యాయవాదుల మధ్య వాదనలు జరిగాయి. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును ఈనెల 5కు వాయిదా వేసింది. కచ్చితంగా కాకాణిని కస్టడీకి ఇచ్చే అవకాశం ఉందని పోలీసుశాఖ అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. కాకాణికి కస్టడీకి తీసుకుంటేనే ఈ కేసులో పూర్తిస్థాయిలో విచారణ చేయగలిగే అవకాశం ఉందని పోలీసులు చెబుతున్నారు. కాగా.. క్వార్జ్ అక్రమ తవ్వకాలు, అక్రమ రవాణా, నిబంధనలకు విరుద్ధంగా పేలుడు పదార్థాల వినియోగం కేసులో మాజీ మంత్రి కాకాణిని గత నెలలో బెంగళూరు సమీపంలో పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో కాకాణి ఏ4గా ఉన్నాయి. ఈ కేసు విచారణకు రావాలంటూ కాకాణికి పలుమార్లు పోలీసులు నోటీ-సులు ఇచ్చినప్పటికీ పట్టించుకోలేదు. కేసు నమోదైన తర్వాత తాను ఎక్కడికి పోనని.. నెల్లూరులోనే ఉంటానని, విచారణకు సహకరిస్తానని చెప్పిన ఆయన.. ఆ తరువాత అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. అంతేకాకుండా ముందస్తు బెయిల్ కోసం హైకోర్టు, సుప్రీం కోర్టులో పిటిషన్లు వేసినప్పటికీ అక్కడ కూడా కాకాణికి ఎదురుదెబ్బే తగిలిలింది. దాదాపు 55 రోజులుగా పరారీలో ఉన్న కాకాణి ఎట్టకేలకు పోలీసులకు చిక్కాడు.

# బుగ్గమఠం భూములపై ప్రభుత్వానికి సుప్రీం నోటీసులు

**న్యూఢిల్లీ,జూన్ 3(జై భీమ్ న్యూస్):**

బుగ్గమఠం భూముల వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చింది. బుగ్గమఠం భూముల అంశంపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను సోమవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సంజరు కరోల్, జస్టిస్ సతీష్ చంద్ర శర్మతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది. పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వానికి ధర్మాసనం నోటీ-సులు జారీ చేసింది. వారం రోజుల్లోగా పెద్దిరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై సమాధానం చెప్పాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రభుత్వం ఇచ్చిన కౌంటర్ పై వారం రోజుల్లోగా పిటిషనర్ రిజయిండర్ దాఖలు చేయాలని ధర్మాసనం గడువు ఇచ్చింది. అప్పటివరకు భూములపై యధాతథ స్థితి కొనసాగించాలని సుప్రీం ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.



# తుని రైలు దగ్ధం కేసులో సర్కార్ కక్షసాధింపు చర్య

**కావాలనే హైకోర్టుకు వెళ్లే యోచన**

**కాపులంటే చంద్రబాబుకు పడదు: అంబటి**

**అమరావతి,జూన్ 3(జై భీమ్ న్యూస్):**

2014 - 19 మధ్య కాలంలో జరిగిన తుని రైలు దగ్ధం కేసులో కాపు నేత ముద్రగడ పద్మనాభం సహా మరో 40 మందిపై అప్పట్లో కేసు నమోదైందని.. ఆ తర్వాత సరైన సాక్ష్యాలు లేకపోవటంతో కోర్టు కొట్టివేసిందని వైసీపీ మాజీమంత్రి అంబటి రాంబాబు అన్నారు.. అప్పటి ఘటనపై తాజాగా ప్రభుత్వం హైకోర్టుకు వెళ్లాలనుకుందని చెప్పారు.. సీఎం చంద్రబాబుకు కాపులు అంటే ఎందుకంత కోపం..? అని ప్రశ్నించారు. కాపులను బీసీల్లోకి చేరుస్తామని మ్యానిఫెస్టోలో పెట్టిన చంద్రబాబు.. ఇప్పుడు ఈ అంశంపై పట్టించుకోవడం లేదన్నారు. కాపులను బీసీల్లో చేర్చాలను ముద్రగడ పద్మనాభం నిరసనలకు ఆందోళన చేపట్టారని.. తునిలో భారీ బహిరంగ సభ జరిగిందన్నారు.. సభ తర్వాత రైల్వే ట్రాక్ పై రత్నాచల్ ఎక్స్ ప్రెస్ తగులబడిందని వెల్లడించారు. రైలును కాపులే తగులబెట్టారని అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు..ముద్రగడ పద్మనాభం కుటుంబ సభ్యులపై కేసులు పెట్టి వేధించారని వైసీపీ మాజీమంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు.. అప్పట్లో తాను, దాసరి నారాయణరావు, చిరంజీవి, బొత్స వంటి కాపు నేతలు హైదరాబాద్ లో సమావేశమయ్యామన్నారు.. వంగవీటి రంగాను కోల్పోయినట్లు- ముద్రగడను కోల్పోకూడదని గట్టిగా తీర్మానించుకున్నట్లు- తెలిపారు.. చంద్రబాబు ముద్రగడపై కక్షయ కట్టి కేసులు పెట్టారని.. నిరసన కార్యక్రమాలపై పెద్ద ఎత్తున కేసులు పెట్టారన్నారు.. జగన్ సీఎం అయిన తర్వాత కాపు ఉద్యమకారుల మీద పెట్టిన కేసులు మొత్తం తీసివేయించారని చెప్పారు.. ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వం ఆ కేసుపై అప్పీలు చేయాలని జీవో ఇచ్చినట్లు తెలిపారు. కొట్టివేసిన కేసులు తిరగతోడాలని చూడటం దుర్మార్గమని వైసీపీ మాజీమంత్రి అంబటి రాంబాబు అన్నారు. కాపు ప్రజానీకంతో చర్చించి కార్యాచరణ రూపొందిస్తాం.. ఇది అరాచకమైన కార్యక్రమమని గుర్తు చేస్తున్నాం.. చంద్రబాబు, హోంమంత్రికి తెలియకుండా ఆ అప్పీలు ఆపివేస్తూ జీవో ఇచ్చారా.. అలా వచ్చి ఉంటే వాళ్ళంత అసమర్థులు మరొకరు ఉండరు.. ఎందుకు సంతకం పెట్టారు.. ఎందుకు వద్దన్నారు.. చంద్రబాబు బయటకు వచ్చి పొరపాటు- జరిగిందని ఒప్పుకోవాలి.. మేము 2వ తేదీ ఇచ్చిన జీవో పొరపాటు-న వచ్చింది.. కళ్ళు మూసుకున్నామని చెప్పాలి.. తనది డేగ కన్ను అని చెప్పుకునే చంద్రబాబు.. మీకు ఇది కనిపించలేదా.. కాపు సమాజానికి సమాధానం చెప్పాలని చంద్రబాబును కోరుతున్నా.. చంద్రబాబు సమాధానం చెప్పకుంటే మా కార్యాచరణ రూపొందిస్తాం.. నీ ప్రభుత్వంలో జీవో ఎలా వచ్చిందో మీకే తెలియదా.. ఎలా వచ్చిందో ఎం-క్వై-÷-వరీ చేసే పరిస్థితికి దిగజారిపోయారా.. ఇవన్నీ డ్రామాలు.. లీకులు ఇచ్చి తూచ్ అనాలని చూస్తున్నారు.. అందరూ దొంగలు.. అన్నీ నాటకాలు.. వైసీపీ కాపులపై తీసేసిన కేసులు మళ్లీ పెట్టాలని చూస్తున్నారా.. ఇవాళ టీ-డీపీలో ఉన్న చాలామంది కాపులు తుని సభకు వచ్చారు.. కాపులను బీసీల్లో చేర్చటం మా సెంటిమెంట్.. ఏ పార్టీలో ఉన్నా కాపులందరితో మాట్లాడతాం.. చంద్రబాబు ఏమైనా చేస్తాడు.. కొట్టేసిన కేసులు మళ్లీ తిరగతోడతాడు.. అడ్డు అదుపు లేని అరాచక పాలన చేస్తుంది.. ట్రిపుల్ ఆర్ వ్యాఖ్యలని పెద్దగా సీరియస్ గా పట్టించుకోవాల్సిన అవసరం లేదని ఆయన వ్యాఖ్యానించారు.

# చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత లేదు

**చీప్ పాలిటిక్స్‌లో ఆరితేరిన జగన్**

**జగన్ వ్యాఖ్యలపై మంత్రుల మండిపాటు**

**అమరావతి,జూన్3(జై భీమ్ న్యూస్):**


ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని ఉద్దేశించి మాజీ సీఎం వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలపై మంత్రులు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సీఎం చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత జగన్‌కు లేదంటూ ఫైర్ అయ్యారు. మంత్రి సవిత మాట్లాడుతూ.. జగన్ ఒక రంగుల రెడ్డి అని.. ఆయనవి చీప్ పాలిటిక్స్ అంటూ విరుచుకుపడ్డారు. తల్లిని, చెల్లిని మోసం చేసింది జగన్ అని వ్యాఖ్యలు చేశారు. గతంలో ఏపీని గంజాయి రాష్ట్రంగా మార్చారని.. గత 5 ఏళ్లలో దళితులపై దాడులు ఎలా చేశారో చూశామన్నారు. జగన్ రౌడీ షీటర్‌లను పరామర్శించడం అంటే అరాచకాలను ప్రోత్సహించడమే అని అన్నారు. జగన్ ఖబడ్దార్.. మీకు చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత లేదని హెచ్చరించారు. అన్నమయ్య జిల్లాలో డ్యాం కొట్టుకుపోయి 42 మంది చనిపోతే ఎందుకు పరామర్శించ లేదని ప్రశ్నించారు. తల్లికి, చెల్లికి వెన్నుపోటు- పొడిచింది జగన్ కాదా అని ప్రశ్నించారు. ప్రజలు ఎందుకు బుద్ధి చెప్పారో ఇప్పటికైనా తెలుసుకోవాలని హితవుపలికారు. వైఎస్ వివేకాను చంపితే వాళ్ళకు ఎందుకు న్యాయం చేయలేదని నిలదీశారు. ఎన్నికల హామీలు ఎన్ని అమలు చేశారో చర్చకు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. రైతులను జగన్ ఎలా మోసం చేశారో తెలుసన్నారు. పింఛన్‌ను రూ. 3 వేల నుంచి రూ. 4 వేలకు ఒకేసారి పెంచామని.. దేశంలో ఇంత పెద్ద ఎత్తున పింఛన్ ఇచ్చే ప్రభుత్వం ఎక్కడ ఉందో చూపించు అంటూ జగన్‌కు సవాల్ విసిరారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. జగన్ నీ భూ చట్టాలను రద్దు చేశాం. నీ హయంలో ఎన్ని లక్షల ఎకరాలు అక్రమాలు చేశారో.. ఇప్పుడు బయటికి వస్తున్నాయి' అని తెలిపారు. రాయలసీమను అభివృద్ధి చేసింది చంద్రబాబు నాయుడు అని చెప్పుకొచ్చారు. కడపలో స్టీల్ ఎ÷-లాంట్ నిర్మాణం ప్రారంభం కానుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లు ధ్వంసం చేశారని మండిపడ్డారు. అమ్మ ఒడి పథకం ద్వారా ఎంత మందికి ఇచ్చావు జగన్ అంటూ ప్రశ్నించారు. తాము తల్లికి వందనం కింద ఎంత మంది పిల్లలు ఉన్నా రూ.15 వేలు ఇస్తున్నామని తెలిపారు. ల్యాండ్, వైన్, మైన్‌లో అక్రమాలు చేశారంటూ మంత్రి సవిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దళితులను జగన్ దగా చేసిన చరిత్రను ప్రజలు ఎవరూ మర్చిపోలేరని మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి అన్నారు. కుట్ర పూరిత రాజకీయాలను ఇకనైనా మానుకోవాలని హితవు పలికారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదన్నారు.

# సైకోలను సిద్ధం చేస్తున్న జగన్

**మండిపడ్డ ధూళిపాళ్ల నరేంద్ర**

**అమరావతి,జూన్3(జై భీమ్ న్యూస్):**

జగన్ మరోసారి సైకోలను మానసికంగా సిద్ధం చేస్తున్నారని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పులివెందుల శాసనసభ్యుడు వైఎస్ జగన్ తెనాలి పర్యటనలో పోలీసు వాహనం మీద ఎక్కి వికృత చేష్టలకు పాల్పడిన సైకో అని వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి పైశాచిక సైకోలకు మద్దతు పలకడానికి వెళ్లేందుకు సిగ్గుండాలని ఫైర్ అయ్యారు. ప్రజలు దిక్కరించినా జగన్ వైఖరిలో మార్పు లేదన్నారు. జగన్ లాంటి వ్యక్తులు ప్రజల్లో తిరిగే నైతిక హక్కు, ప్రజాస్వామ్యంలో ఉండే హక్కు లేదన్నారు. జగన్ 2.0 చూపిస్తానంటూ సైకోలను ఉసిగొల్పి అరాచకాలను మళ్ళీ మొదలెట్టే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. పోలీసుల వాహనం మీద హాల్‌చల్ చేసిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ధూళిపాళ్ల నరేంద్ర డిమాండ్ చేశారు.



# జగన్ రాక్షస పాలనకు తెరదించి ఏడాది

**ఐదేళ్ల మోసానికి ప్రాయశ్చిత్తం చేసుకోవాలి**

**వెన్నుపోటు దినమంటూ కొత్తనాటకాలు వద్దు**

**మంత్రి అనగాని సత్యప్రసాద్**

**అమరావతి,జూన్3(జై భీమ్ న్యూస్):**

వెన్నుపోటు దినమంటూ జగన్ కొత్త నాటకానికి తెరలేపారని మంత్రి అనగాని సత్యప్రసాద్ మండిపడ్డారు. ఐదేళ్లు ప్రజలకు చేసిన మోసానికి జగన్ ప్రాయశ్చిత్తం చేసుకోవాలని సూచించారు. జూన్ 4న వైకాపా నేతలు పశ్చాత్తాప దినంగా నిర్వహించుకోవాలని సూచించారు. కూటమి ప్రభుత్వ పాలన చూసి ఆ పార్టీ నేతలు ఓర్వలేకపోతున్నారు. అలవాటు ప్రకారం అసత్యాల ప్రచారమే పనిగా పెట్టుకున్నారు. తల్లి, చెల్లిని వెన్నుపోటు పొడిచిన జగన్‌ను ప్రజలు నమ్మట్లేదు. ఇదే వైఖరి కొనసాగితే వైకాపా పరిస్థితి గుండుసున్నానేనని అనగాని విమర్శించారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై మంత్రి అనగాని సత్యప్రసాద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసీపీ రాక్షస పాలనకు సరిగ్గా ఏడాది క్రితం ప్రజలు ముగింపు పలికారని మంత్రి అనగాని సత్యప్రసాద్ వ్యాఖ్యానించారు. ప్రజలను వేధించిన సైకో నేతకు చాచి కొట్టినట్లు బుద్ధి చెప్పారని అన్నారు. ఐదేళ్ల పాటు- ప్రజలకు చేసిన మోసానికి జగన్మోహన్‌రెడ్డి నిజానికి ప్రాయశ్చిత్తం చేసుకోవాలని.. కానీ వెన్నుపోటు- దినమంటూ డ్రామాలు ఆడుతున్నారని మంత్రి అనగాని సత్యప్రసాద్ ఎద్దేవా చేశారు. మంగళవారం అమరావతిలో మీడియాతో మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడారు. ఈ సందర్భంగా జగన్, వైసీపీ నేతలపై షాకింగ్ కామెంట్స్ చేశారు. ప్రజలు చారిత్రక తీర్పు ఇచ్చిన జూన్ 4వ తేదీని వైసీపీ నేతలు పశ్చాతాప దినంగా జరుపుకోవాలని హితవు పలికారు. కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలకు జరుగుతున్న మేలును చూసి వైసీపీ నేతలు ఓర్వలేకపోతున్నారని.. అందుకే అలవాటు- ప్రకారం అబద్దాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తల్లికి, చెల్లెళ్లకే వెన్నుపోటు- పొడిచిన జగన్‌ను ప్రజలు ఎలా నమ్ముతారని ప్రశ్నించారు. ఆయన ఇదే వైఖరితో కొనసాగితే వైసీపీ పరిస్థితి గుండుసున్నాకు చేరుకుంటుందని మంత్రి అనగాని సత్యప్రసాద్ విమర్శలు చేశారు. గంజాయి అమ్మే రౌడీ మూకలను పరామర్శించేందుకు తెనాలి వెళ్లిన జగన్ సిగ్గుపడాలి అని మంత్రి అనగాని సత్యప్రసాద్ వ్యాఖ్యలు చేశారు. తొమ్మిది కేసులు ఎదుర్కొంటున్న జాన్ విక్టర్ అమాయకుడైన అడ్వకేట్ అంటూ చెప్పడం జగన్‌కే చెల్లిందన్నారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ రౌడీ మూకలతో దాడులు చేయించడమే రాజకీయంగా నడిపిన వ్యక్తి జగన్ అంటూ విరుచుకు పడ్డారు. గత ఎన్నికల్లో జగన్ రౌడీ రాజకీయానికి చెంప చెళ్లుమనిపించినా.. క్రిమినల్ బుద్ధి అయితే ఇంకా మారలేదన్నారు. డ్రైవర్ సుబ్రమణ్యం కుటు-ంబాన్ని కనీసం పరామర్శించని జగన్.. గంజాయి ముఠా వద్దకు మాత్రం పరిగెత్తుకొని వెళ్లారంటూ ఫైర్ అయ్యారు. జగన్‌కు తెలిసిందల్లా అరాచకం, బెదిరింపులు, అవినీతి, విధ్వంసం మాత్రమే అంటూ మంత్రి అనగాని సత్యప్రసాద్ మండిపడ్డారు.

# అభివృద్ధిని తట్టుకోలేకే వెన్నుపోటు దినం

**ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు**

**భీమవరం,జూన్3(జై భీమ్ న్యూస్):**




మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, వైసీపీ నేతలపై ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి ప్రజలకు కనిపించకూడదనే వైసీపీ నేతలు వెన్నుపోటు దినం చేస్తున్నారని మండిపడ్డారు. పశ్చిమగోదావరి జిల్లాలో మంతెన రామరాజు మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. వెన్నుపోటు జగన్మోహన్‌రెడ్డి తాతా రాజారెడ్డి దగ్గర నుంచే ప్రారంభమైందని ఆరోపించారు. బీసీల దగ్గర నుంచి మైన్స్ రాజారెడ్డి లాక్కోవడం, బాబాయిని హత్య చేయడం అనేది వెన్నుపోటు- అనరా అని ప్రశ్నించారు. బాబాయ్, చెల్లి, కుటు-ంబ సభ్యుల విషయంలో జగన్మోహన్‌రెడ్డి వెన్నుపోటు- పొడిచారని ఆరోపించారు. సంవత్సరం క్రితం ఆంధ్రప్రదేశ్‌లో దారుణమైన వాతావరణం ఉందని తెలిపారు. రెండున్నర సంవత్సరాల్లో రాష్ట్రంలో అభివృద్ధి చేసి చూపిస్తామని మంతెన రామరాజు పేర్కొన్నారు.

# ప్రభాస్ అభిమానులకు ఇక పండగే




### 16న రాజాసాబ్ టీజర్ విడుదల

ప్రభాస్ అభిమానులకు ఇక పండగే. త్వరలోనే శుభవార్త అంటూ వార్తలు వస్తున్నాయి. కథానాయకుడిగా మారుతీ దర్శకత్వంలో రూపొందుతున్న రొమాంటిక్ కామెడీ హారర్ ఫిల్మ్ 'ది రాజా సాబ్' భారీ అంచనాల మధ్య రానున్నది. ఈ మూవీ అప్‌డేట్ గురించి అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా నిర్మాణ సంస్థ అప్‌డేట్‌ను పంచుకుంది. ఈ సినిమా టీజర్ జూన్ 16న రానున్నట్లు తెలిపింది. అలాగే డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా సినిమా విడుదల కానున్నట్లు ప్రకటించింది. ఈ విషయాన్ని వెల్లడిస్తూ ఓ పోస్టర్‌ను పంచుకుంది. ప్రభాస్ మొదటిసారి హారర్ నేపథ్యంలో ఉన్న కథలో నటిస్తుండటంతో అందరి దృష్టి 'ది రాజాసాబ్' పైనే ఉంది. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధికుమార్, సంజయ్‌దత్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన వీడియోలు, పోస్టర్‌లు సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేశాయి. రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తూ దర్శకుడు మారుతీ పోస్ట్ పెట్టారు. 'మీ అందరకీ ప్రామిస్ చేసినట్లే మీరు కోరుకున్నట్లు- ప్రభాస్‌ను బిగ్‌స్క్రీన్‌పై చూస్తారు. ఆరోజు అభిమానులకు పండగే. మీలో జోష్ నింపేందుకు మరిన్ని అప్‌డేట్స్ రానున్నాయి' అని క్యాప్షన్ పెట్టారు. మారుతి - ప్రభాస్ కాంబోలో వస్తోన్న తొలి చిత్రమిది. తమన్ ఇప్పటికే ఈ సినిమాలో నాలుగు పాటలు పూర్తి చేసినట్లు ఆయన చెప్పారు. వైవిధ్యమైన థీమ్స్‌తో వీటిని డిజైన్ చేసినట్లు- వెల్లడించారు.



# అందాల ఆరబోతపై నెటిజన్ల ట్రోల్

### ఘాటుగా సమాధానం ఇచ్చిన మాళవికా మోహనన్

ఈ రోజుల్లో అందాల ముద్దుగుమ్మలు గ్లామర్ షో చేయడం మనం చూస్తూనే ఉన్నాం. సినిమా ఆఫర్స్ తగ్గిన సమయంలో నిత్యం అందాలు ఆరబోస్తూ రచ్చ చేస్తున్నారు. అయితే గ్లామర్ షో సమయంలో కొందరు దీనిపై పెద్ద ఎత్తున విమర్శలు చేస్తుంటారు. ఈ క్రమంలోనే ఓ ముద్దుగుమ్మని దారుణంగా ట్రోల్ చేయడంతో ఆమె ఇచ్చిన సమాధానం అందరిని ఆశ్చర్యపరిచింది. నేను ఒక్క దానినే అందాలు ఆరబోయడం లేదు.. మిగతా హీరోయిన్స్ కూడా అదే చేస్తున్నారంటూ కామెంట్ చేసింది. ప్రస్తుతం ఈ అమ్మడి కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. మలయాళం, తమిళం, తెలుగు చిత్రాల్లో నటిస్తూ తన కంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న మాళవిక మోహనన్ నెటిజన్ల ట్రోల్స్‌కు గట్టిగా సమాధానం ఇచ్చింది. 2011లో మలయాళ సినిమా ద్వారా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన ఈ మలయాళీ ముద్దుగుమ్మ ఇప్పటివరకు 60పైనే సినిమాల్లో కథానాయికగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా నటించి పేరు తెచ్చుకుంది. ఇటీవల ఈ భామ నటించిన రెండు మలయాళ చిత్రాలు తంకమణి , వన్స్ అపాన్ ఏ -టైమ్ ఇన్ కొచ్చి విడుదలై మంచి గుర్తింపును తీసుకువచ్చాయి. వరుస సినిమా ఆఫర్స్‌తో ఫుల్ జోరులో ఉన్న ఈ ముద్దుగుమ్మ అందాల వడ్డింపులో ఏ మాత్రం కాంప్రమైజ్ కావడం లేదు. తరచు తన గ్లామర్ షోతో రచ్చ చేస్తూనే ఉంటు-ంది. అయితే దీనిపై కొందరు నెటిజన్స్ ట్రోల్ చేశారు. అవకాశాల కోసమే మాళవిక అలా తన బాడీ చూపించుకుంటుందని కొందరు కామెంట్స్ చేశారు. దీని గురించి తాజాగా స్పందించిన మాళవిక మోనన్.. నేను ఎప్పుడు కూడా ఛాన్స్‌ల కోసం గ్లామర్ షో చేయలేదు. అయిన అందాలు చూపించడంలో తప్పేంటి. మలయాళ చిత్రాలలో ఎక్స్‌పోజ్ చేసే ఛాన్స్ ఉండదు. తెలుగు, తమిళ భాషలలోనే అలా నటించవచ్చు. ముఖం చూపించకుండా సోషల్ మీడియాలో నా గురించి రాసే వారిని నేను పట్టించుకోను. అయిన నేను ఒక్క దానినే గ్లామర్ ఫొటోలు షేర్ చేయడం లేదు, చాలా మంది హీరోయిన్స్ అలానే చేస్తున్నారు అని పేర్కొంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.




# పవన్ అభిమానులకు మరో శుభవార్త

### త్వరలోనే ఉస్తాద్ భగత్‌సింగ్ షూటింగ్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్‌కి టాలీవుడ్‌లో ఎంత క్రేజ్ ఉందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆయన సినిమాల కోసం అభిమానులు కళ్లల్లో ఒత్తులు వేసుకొని ఎదురు చూస్తుంటారు. అయితే రాజకీయాల వలన పవన్ కళ్యాణ్ సినిమాలు కాస్త తగ్గించాడు. దాదాపు రెండేళ్ల క్రితం మేనల్లుడు సాయి దుర్గా తేజ్ తో కలిసి 'బ్రో అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. జూలై 28, 2023లో ఈ విడుదల అయ్యింది. ఆ తరువాత మళ్ళీ స్క్రీన్ మీద కనిపించలేదు పవన్. అయితే 'హరి హర వీరమల్లు'తో ఈ నెల 12న థియేటర్లలోకి రానున్నారు. మరోవైపు తాను కమిట్ అయిన ఓజీ చిత్ర షూటింగ్ కూడా శరవేగంగా జరిగేలా ప్లాన్స్ చేసుకున్నారు పవన్ .ఇప్పటికే ఓజీ చిత్ర రిలీజ్ డేట్ కూడా ప్రకటించారు. సెప్టెంబర్ 25న ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుందని ఇటీవలే పోస్టర్ ద్వారా తెలియజేశారు. ఇక పవన్ కమిటైన మరో చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్. ఈ సినిమా ఎప్పుడు సెట్స్ పైకి వెళుతుందా అని అభిమానులు ఎంతో ఆసక్తిగా గమనిస్తూ వస్తున్నారు. ఎట్టకేలకి దీనిపై హరీష్ శంకర్ క్లారిటీ- ఇచ్చారు. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ప్రముఖ సినీ దర్శకుడు హరీశ్ శంకర్ మంగళవారం ఉదయం విఐపి విరామం సమయంలో దర్శించుకున్నారు. స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదశీర్వచనం అందించగా... ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల మీడియాతో హరీశ్ శంకర్ మాట్లాడుతూ... జూన్ రెండవ వారంలో ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా షూటింగ్ ప్రారంభం కానుందని తెలియజేశారు. సినిమా షూటింగ్ ప్రారంభానికి ముందు స్వామివారి ఆశీస్సులు కోసం తిరుమలకు వచ్చామని హరీష్ తెలియజేయడంతో పవన్ అభిమానుల ఆనందానికి అవధులు లేవు. మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమాకు దేవిశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్న విషయం తెలిసిందే. సెప్టెంబర్ 2న పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఒక స్పెషల్ అప్డేట్ ఉంటుందని నిర్మాత రవిశంకర్ ఇటీవల వివరణ ఇచ్చిన విషయం విదితమే.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NUMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEE,TV.COM